నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

హైదరాబాద్

గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com



గన్ ఫౌండ్రి డివిజన్ పరిధిలోని సుల్తాన్ బజార్ వద్ద సీసీ రోడ్డు పనులకు పూజా కార్యక్రమాలు డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్, ఆర్ ఏ వినోద్ కుమార్, రాకేష్ ,వెంకటేశ్వరరావు యాదవ్, వీర్ రెడ్డి తదితరులు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



1993 -1996 మధ్యకాలంలో యూసీడబ్ల్యు మాజీ ప్రిన్సిపాల్‌గా పని చేసిన డాక్టర్ వి ఆర్ లలిత ఇటీవల మృతి చెందారు. ఆమె సంతాప సభను కోఠిలోని వీరనారిచాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ సరస్వతమ్మ, ఉద్యోగులు తదితరులు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విడతల వారీగా డ్రయినేజీ సమస్య పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

విడతల వారీగా డ్రయినేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్‌లోని బాలాజీ నగర్‌లో డ్రయినేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజక వర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రయినేజీ వ్యవస్థ లేదన్నారు. డ్రయినేజీ పైప్ లైన్ శిథిలావ్యవస్థకు చేరడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. అందుకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేందర్, నేత శీను, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, అస్లాం, సుధాకర్ గుప్తా, రవి యాదవ్, బొట్టు శీను తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిద్దాం



- ఆరోగ్యంగా, ఆర్థికంగా ఎదుగుదాం
- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జె.వెంకటి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి ఆర్థికంగా, ఆరోగ్యంగా ఎదగవచ్చని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి అన్నారు. బుధవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఆరోగ్య పర్యవేక్షకులు, సిబ్బందికి కుటుంబ నియంత్రణ పద్ధతులపై సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సిబ్బంది అందరూ అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలనీ, అందుబాటులో ఉన్న తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన ఓరల్ పిల్స్, అంతరా ఇంజక్షన్, ఐ.యూ.డీ, ట్యూబెక్టమి పద్ధతులు ఆడవారికి అందుబాటులో ఉన్నాయన్నారు. మగవారికి నిరోధ్ కండోమ్, వాసెక్టమి ఉన్నాయనీ, ప్రజలు వీటిని ఉపయోగించుకుని తమ కుటుంబంను నిర్దిష్ట ప్రణాళికతో మెరుగైన జీవితాన్ని గడపవచ్చు అని సూచించారు. పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది విధిగా అర్హులైన వారిని మోటివేట్ చేసి ఈ కుటుంబ నియం త్రణ పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణాంకాధికారి ఒమర్ సలీమ్, ఆరోగ్య విస్తరణ అధికారి కృష్ణ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీపై ఉద్యమం

- ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, ప్రగతి శీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షులు డి.స్వరూప

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి తారాస్థాయికి చేరిందని.. ఈ దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షులు డి. స్వరూప డిమాండ్ చేశారు. బుధవారం సంఘాలు ముద్రించిన ప్రచార పోస్టర్స్‌ను విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎస్ ప్రదీప్, స్వరూప మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రయివేటు హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవి కుమార్, బి.ఎస్ కృష్ణ, లక్ష్మీబాయి, వరలక్ష్మి పాల్గొన్నారు.

'ట్రస్మా రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం లయన్స్ భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్.ఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్, కోశాధికారిగా కె.శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీని ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.బి.సుదర్శన్ ఆచార్య రాష్ట్ర ట్రస్మా అధికార ప్రతినిధి చింతల రామచందర్, ఫౌండర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, అడ్వైజర్ కదారి అనంతరెడ్డి, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ట్రెజరర్స్, వివిధ జిల్లాల ట్రస్మా ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రతినిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కరస్పాండెంట్స్ చింతల మల్లేశం, పి.వి.రామ నర్సయ్య, వేములకొండ సోమశేఖర్ గౌడ్, సూరం రామ్ రెడ్డి, మంజుల ప్రకాశ్, హనుమంత రెడ్డి తదితరులు రాష్ట్ర బాధ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడ్జెట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మం డల అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మర్యాద రాజుతో పాటు 22 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొని, నూతనంగా ఎన్నుకోబడిన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు.

నేడు గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు..



నవతెలంగాణ-ముషీరాబాద్

కొడంగల్‌లో ఫార్మా కంపెనీ ఏర్పాటు, నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు కై ఈరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు. రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యాసంజీవ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామ్ బాల్ నాయక్‌లు తెలిపారు. బుధవారం సుందరయ్య పార్కు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ... కొడంగల్‌లో గిరిజనుల భూములను నిర్దాక్షిణ్యంగా లాక్కోవడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్‌లో లగచెర్ల రోటీబండా తండా, పులిచర్ల కుంట తండా, గడ్డమీది తండా, మౌసమ్మ గడ్డ తండా, ఈదుల కుంట తండా, హక్కీంపేట, పోలేపల్లి, ఈదులపల్లి తదితర తండాలను సందర్శించి వాస్తవాలను తెలుసుకునేందుకు ప్రముఖులచే నిజనిర్ధారణ కమిటీని ఈ సమావేశంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, పాశం యాదగిరి, ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ భంగ్యాభూక్యా తదితరులను సమావేశానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజాస్వామిక వాదులు హాజరై గిరిజనులకు అండగా ఉండాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో హరినాయక్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

ఏడీ టెక్నీషియన్..
సీహెచ్ఓగా చలామణి

- జీఓ లేకుండానే పోస్ట్ క్రియేట్
- ఏడాది పొడవునా కొనసాగింపు..
- మళ్ళీ కొనసాగించాలని కసరత్తు..
- జీహెచ్ఎంసీ కి సుమారు 50 లక్షల గండి.

ఏడీ టెక్నికల్ గా వచ్చి.. లేని పోస్ట్‌లో సీహెచ్‌ఓగా చలామణి.. అసలు జీఓ లేకుండానే పోస్ట్ క్రియేట్.. ఇలా ఏడాది పొడవునా కొన సాగించి, వేతనాలు బుక్కేశారు. ఏడాది కాలం ముగియడంతో మళ్ళీ కొనసాగిం చాలని నానా ప్రయత్నాలు.. దీంతో ఇప్పటికే జీహెచ్‌ఎం సీకి సుమారు 60 లక్షల గండి..



నవతెలంగాణ-సిటీబ్యూరో/ధూల్ పేట్

జీహెచ్ఎంసీలోని ఆరు జోన్‌లలో పార్క్స్ విభాగం డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ కింద ఏడీ పోస్ట్‌లు ఉంటాయి. జోన్‌లో డిప్యూటీ డైరెక్టర్ ఉంటారు. ఇదీ జీఓ ద్వారా మంజూరు చేయబడిన పోస్టులు.. కానీ విచిత్రంగా ఏడీ టెక్నికల్ పోస్ట్‌లో వచ్చిన ఒక అధికారిణి మంజూరు లేని పోస్ట్ సీహెచ్‌ఓగా చలామణి అవుతున్నారు. ఎలాంటి జీఓ లేకుండానే పోస్ట్ క్రియేట్ చేయగా సుమారు 50,60 లక్ష లు గండి. లేని పోస్ట్‌ను క్రియేట్ చేయించుకుని.. అటు ప్రభుత్వం ను, ఇటు కమిషనర్ కళ్ళు కప్పి ఏడాది పాటు విధులు కొనసాగించి నవైనం. ఈ ఏడాది కూడా అదే పోస్ట్ కొనసాగించాలని ఫైరవిలు చేయడం విశేషం.

ప్రమోషన్ కోసమే..

జీహెచ్ఎంసీ ఖైరతబాద్, చార్మినార్, ఎల్బీ నగర్ జోన్ పరిధిలో హర్టికల్చర్ విభాగంలో ఓ అధికారిణి నిర్వాకం. హర్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ప్రమోషన్‌కు అవకాశాలు లేక, ప్రమోషన్ పొందడం కోసమే జీహెచ్ఎంసీకి డిపుటేషన్ పై డాక్టర్ సునంద రెడ్డి వచ్చారు. గత ఏడాది ప్రమోషన్ పై జీహెచ్ఎంసీకి వచ్చి ఏడీ టెక్నికల్‌గా భాధ్యతలు స్వీకరించారు. ఏడీ టెక్నికల్‌గానే వేతనాలు పొందుతున్నారు. డైరెక్టర్ ఉన్నప్పటికి ఎలాంటి జీఓ లేకుండా సీహెచ్‌ఓ(చీఫ్ హర్టికల్చర్ అఫిసర్)గా చలామణి కావడం గమనార్హం. అసలు ఆ పోస్టేలేని ఆ విభాగంలో సీహెచ్‌ఓ పోస్ట్ సృష్టించి, వారికి ఓ విభాగాన్ని దానికి అన్ని హంగులు ఏర్పాటు చేసి అడ్మినిస్ట్రేషన్ కొనసాఫించడం విశేషం.

సుమారు 60 లక్షల గండి..

అసలే జీహెచ్ఎంసీలో బడ్జెట్ లేక సతమతం అవుతూ ప్రభుత్వం నెట్టుకొస్తుంటే, మరో పక్క ఉన్నతాధికారులు గండి కొట్టడం విచారకరం. హర్టికల్చర్ విభాగంలో సీహెచ్‌ఓ పోస్టేలేదు. లేని ఆ పోస్ట్‌కు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కింది స్థాయి సిబ్బంది అటెండర్, డ్రైవర్, ప్రత్యేకంగా వాహనంలను కేటాయించారు. కారు పెట్రోల్, మెంటైన్స్ చార్జీలు, అమె పోస్ట్‌కు జీతం 2లక్షలు, దీంతో పాటు కింది సిబ్బంది జీతాలు, కారు మెంటైనెన్స్ ఖర్చులు అన్ని కలిసి సుమారు ఆ పోస్ట్ పేరుతో ఏడాదికి 50,60 లక్షల వరకు జీహెచ్ఎంసీ ఖజానాకు గండి కొడుతున్నారు.

అసలు ఎలా..?

అసలు పోస్ట్ సృష్టి వచ్చా.. జీఓ లేకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరి కోసం, ఎందుకు పోస్ట్ క్రియేట్ చేయాల్సి వచ్చింది.? సుమారు 50,60 లక్షల నష్టం ఎవరిది? ఆరు జోన్‌లకు ఒక పూర్తిస్థాయి డైరెక్టర్ ఉన్నారు. ఇన్ని సంవత్సరాలుగా డైరెక్టర్ పర్యవేక్షణలో ఆరు జోన్‌లు పనిచేస్తున్నాయి. డైరెక్టర్ ఉండగా సీహెచ్‌ఓ నిజంగానే అవసరం ఉంటే కేవలం 3 జోన్ లంకోసం సీహెచ్ ఓ పోస్ట్‌ను క్రియేట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? మిగతా 3 జోన్ లకు సీ హెచ్ ఓ అవసరం లేదా? హర్టికల్చర్‌లో ప్రధానంగా పార్క్‌ల డెవలప్‌మెంట్, మెంటేనేన్స్ ఉంటుంది. ఏడాది పొడవునా సీహెచ్‌ఓగా కొనసాగుతూ పార్క్‌లను అసాధారణంగా డెవెలప్ చేసింది కూడా లేదు జీతాలు తీసుకోవడం తప్ప.. డైరెక్టర్ అజమాయిషీలో పార్క్‌ల అభివృద్ధి అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. దానికి భిన్నంగా కేవలం మూడు జోన్‌లకు ఈ కొత్త పోస్ట్ అవసరం ఏముంది? మళ్ళీ ఇంకో ఏడాది పొడిగించడం ఎవరికోసం? పలుకుబడి, పెద్దల అండ ఉంటే ఏమైనా, ఎలాగైనా చెలామణి అవ్వొచ్చు అనడానికి ఇది ఒక ఉదాహరణ.. జిల్లాల పరిధిలో హర్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో అనేక పోస్టులు ఖాళీగా ఉండి ఇన్‌చార్జులతో పనులు నడిపిస్తున్నారు. పలుకుబడి ఉన్నవాళ్ల మాత్రం ఇలా తమకు నచ్చిన చోట నచ్చిన పోస్టుల్లో కొనసాగుతున్నారు.

అప్పటి కమిషనర్ చేశారు : హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు..

సీహెచ్‌ఓ పోస్టింగ్ లేదు. అప్పటి కమిషనర్ రోనాల్డ్ అవసరతను బట్టీ ఏడాది పాటు అనుమతి-చ్చారు. అలాగే కొనసాగారు. ఈ ఏడాది కొనసాగిస్తారా లేదా అనేది నా అధీనంలో లేదు. కమిషనర్ అధీనంలో ఉంది.

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా చెరువుకు మోక్షం

- సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్ పేట డివిజన్ బతుకమ్మ కుంట చెరువు అనేక సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వ్యక్తి బీఆర్ ఎస్ నాయకుడు సుధాకర్ రెడ్డి కబ్జా కోరల్లో చిక్కుకొని ఉందని అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హను మంతరావు, సీపీఐ(ఎం) నాయకులు మహేందర్ నాయ కత్వంలో అనేక పోరాటాలు చేస్తున్న సంగతి తెలిసిందే. దాని ఫలితంగా బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటను సందర్శించారు. బతుకమ్మ కుంట చెరువును పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకొస్తానని, హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ కబ్జా కోరల నుంచి విడిపించడానికి పార్టీ నాయకత్వం అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిందన్నారు. కబ్జా చేసిన వారిపై కేసులు వేసి మరి పోరాటం చేసి సాధించిన ఈ చెరువు గతంలో బతుకమ్మలు ఆడి ఈ చెరువులో వదిలేవారు అని తెలిపారు. ఇక్కడున్న ఈ ప్రాంత ప్రజలకి కనీస అవసరాలు తీర్చడానికి ఉపయోగపడేదని చెరువు కింద పంట పొలాలు ఉండేవని ఇలాంటి చెరువును కబ్జా చేసి రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం చేశారన్నారు. దీని ఈ చెరువుడి కబ్జా కాకుండా సీపీఐ(ఎం) శ్రేణులు శాయా శక్తుల పోరాటం చేసి కబ్జాకోరల నుంచి విడిపించినందుకు.. ఈ పోరాటా నికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు అలుపెరుగని పోరాటం చేశారని, ఈ చెరువును కాపాడడంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీలు కీలకపాత్ర వహించాయని చెప్పారు. బాగ్ అంబర్ పేట డివిజన్ ప్రజానీకాని చిరకాల స్వప్నం నెరవేరిందని వారు మీడియా ముందు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నారాయ ణస్వామి,మాజీ కార్పొరేటర్ గరిగంటి రమేష్, శంభుల శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,రమేష్, అనిల్ కుమార్, సుధాకర్, ప్రభాకర్, సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కమిటీ సభ్యులు జి.రాములు బి.సుబ్బారావు బస్తీ వాసు మైసయ్య బాలకృష్ణ వెంకయ్య హేమంత్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి..

- జీహెచ్ఎంసీ సర్కిల్ -14 సర్వే నోడల్ అధికారి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎం ఎస్.శైలజ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ -14 లో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) గత నాలుగు రోజులుగా కొనసాగుతుందని గోషామాల్ సర్కిల్- 14 సర్వే నోడల్ అధికారి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎం ఎస్ శైలజ తెలిపారు. బుధవారం సర్వే కొనసాగుతున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ ల లో ఈ సర్వే ను విజయవంతంగా కొనసాగుతుందన్నారు ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాల ను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని, సహకరించాలని కోరారు. తమసర్కిల్లో 94 వేలకుటుంబా లకు 520 మంది ఎన్యూమరేటరు (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగ న్వాడీ టీచర్లు, ఆర్‌పిలు, సెల్ఫ్ హెల్ప్ (గ్రూప్ సభ్యులు)సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును 54 మంది సూపర్ సూపర్ వైజర్లులు పర్యవేక్షిస్తున్నా రన్నారు. ఇప్పటివరకు 8 వేల కుటుంబాలను కలిసినట్లు తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

న్యాయవాదిపై దాడి...
నిందితులను పట్టుకున్న పోలీసులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

న్యాయవాదిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసిన కలకలం సృష్టించిన వ్యక్తులను 12 గంటల్లో ఖైరతాబాద్ అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి, ఇద్దరిని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

బుధవారం అబిడ్స్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీలు సంజయ్, చంద్రశేఖర్‌లు వివరాలను వెల్లడించారు. సందర్భంగా వారు మాట్లాడు తూ.. మంగళవారం ఖైరతాబాద్ నుంచి నెక్లెస్ రోడ్ వైపు న్యాయవాది కళ్యాణ్ కుక్కతో కలిసి వాకింగ్ చేస్తుం డగా.. గుర్తు తెలియని దుండగులు ఇద్దరు అతనిని అటకాయించి తన మొబైల్ ఇవ్వాలని అడిగారు. కళ్యాణ్ ప్రతిఘటించడంతో నిందితులు తమ వెంట తెచ్చుకున్న కత్తితో అతనిపై దాడి చేశారు. చేయి అడ్డుపెట్టడంతో చేతికి గాయాలు అయ్యాయన్నారు. ఈ దాడిలో సెల్ ఫోన్ కింద పడిపోగా దాన్ని తీసుకొని ద్విచక్ర వాహనం పై దుండగులు పారిపోయారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని రెండు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా ముషీరా బాద్‌కు చెందిన మైనర్, అస్మాబాద్ బండ్ల గూడకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు స్నేహితులు.. నిందితులు న్యాయవాది పై దాడి కంటే ముందు గన్ ఫౌండ్రిలోని ప్రసాద్ అపార్ట్‌మెంట్‌లో పనిచేసే శ్రీకారన్ ధమాల్ వాచ్మెన్ పై దాడి చేసి సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. ఇద్దరు మైనర్లను పోలిసులు అరెస్ట్ చేసి చోరీ చేసిన రెండు సెల్ ఫోన్లు, చోరీకి వినియోగిం చిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు మైనర్లను కోర్టుకు హాజరు పరిచినట్లు వారు తెలిపారు. కాగా ముషీరాబాద్‌కి చెందిన మైనర్ గతంలో సెల్ ఫోన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్ళివచ్చాడనీ తెలిపారు. ఈ కేసును 12 గంటల్లో చేదించిన ఖైరతాబాద్, అబిడ్స్ క్రైమ్ బృందాలకు సెంట్రల్ జోన్ డీసీపీ రివార్డు ప్రకటిం చినట్టు చెప్పారు. ఈ సమావేశంలో అబిడ్స్ ఇన్ స్పెక్టర్ రాజగోపాల్ రెడ్డి, డిఐ నరసింహ, ఖైరతాబాద్ డీఐ సైదులు, ఎస్‌ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏముల సుధాకర్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సైకాలజిస్ట్‌ల డిజిటల్ సమావేశం కోఠిలోని కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లాకి చెందిన ఏముల సుధాకర్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మోతుకూరి రాంచందర్ తెలిపారు. అదే విధంగా త్వరలో జిల్లా కమిటీని పునర్వ్యవస్తీకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏముల సుధాకర్ మాట్లాడుతూ.. త్వరలో హైదరాబాద్ జిల్లా లో సంఘ సభ్యత్వాన్ని పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులలో పెరుగుతున్న విపరీత పోకడలకు మానసికంగ కుంగుబాటుకు కారణమన్నారు. సైకాలజిస్ట్ లకు రాష్ట్ర స్థాయిలో ఒక " సైకాలజిస్ట్ కౌన్సిల్ " ఏర్పాటు చేయల్సిన అవసర ముందని తెలిపారు. ప్రతి కళాశాలలో సైకాలజిస్ట్ ని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో శరత్ చంద్రికకు అవార్డు



నవతెలంగాణ-కల్చరల్

నాట్యాంజలి ఆర్ట్స్ జాతీయ స్థాయిలో శాస్త్రీయ నృత్య పోటీలు తమిళనాడు లోని తిరుమన్నావలై నిర్వహించింది. వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది పైగా పాల్గొన్న ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న 60 మందిలో శరత్ చంద్రిక అవార్డ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువు నళినీ రమణ అభినందనలు తెలిపారు

పీయూ వర్సిటీ రిజిస్ట్రార్‌గా ప్రొ. దాసరి చెన్నప్ప



నవతెలంగాణ-ఓయూ

ఓయూ కామర్స్ కళాశాల సీనియర్ ప్రొపెసర్స్ ప్రొ. దాసరి చెన్నప్ప పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా నియమితుల య్యారు. ఈ మేరకు బుధవారం ఓయూ నుంచి ఆయన రిలీవ్ అయ్యారు. గురువారం పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా బాధ్య తలు స్వీకరించనున్నారు. ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా , డీన్ గా , విభాగం హెడ్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ డెరెక్టర్ గా ,ఓయూ చీఫ్ వార్డెన్‌గా ,ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షుడుగా ఆయన విశేష సేవాలు అందజేశారు. 53 పరిశోధన పత్రాలు, 14 బుక్స్ రాశారు. ఆయన విశేష బోధన , పరిశోధన, పరిపాలనా అనుభవం కలిగి ఉన్నారు. పలువురు ప్రొఫెసర్లు, ఉద్యోగులు ,విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాలమూరు వీసీకి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓయూ ఖ్యాతికి కలసికట్టుగా పని చేద్దాం

- ఓయూ వీసీ ప్రొ. కుమార్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఖ్యాతిని నిలబెట్టేలా కలిసికట్టుగా పనిచేద్దామని ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం అధ్యాపకులకు పిలుపునిచ్చారు. వీసీగా బాధ్యతలు చేపట్టాక బుధవారం తొలిసారి ఓయూ దూరవిద్యాకేంద్రం ఆడిటోరియంలో అధ్యాపకులతో తన అంతరంగాన్ని పంచుకున్నారు. ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయానికి ఉపకుల పతిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి తొలుత కతజ్ఞతలు తెలిపారు. తక్షణమే న్యాక్ గుర్తింపు కోసం అవసరమైన సమాచారాన్ని అంతర్గత నాణ్యతా అంచనాల విభాగానికి (ఐక్యూఏసీ) అందజేయాలని అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన అధ్యాపకులనుద్దేశించి మాట్లాడుతూ.. తరగతి గది బోధనే తన మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రతి అధ్యాపకుడు నిర్ణీత సమయం బోధనకు కేటాయించాలని, విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కోరారు. వేతనం, జీవితాన్నిచ్చిన విశ్వవిద్యాలయానికి జవాబుదా రీగా ఉండాలన్నారు. జియో ట్యాగింగ్ ద్వారా అధ్యాపకులు తమ హాజరును నమోదు చేసుకోవాల న్నారు. ప్రతి అధ్యాపకుడూ విద్యార్థులతో కలిసి పరిశోధనలపై దష్టి సారించాలని కోరారు. సోషల్ మీడియాలో అనవసరపు సంచనాల జోలికిపోకుండా సమస్యల పరిష్కారం దిశగా వచ్చే ఆవిష్కరణలు సంచల నంగా మారాలని ఆకాంక్షిం చారు. అప్పుడే సమాజంలో అధ్యాపకుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఓయూలో పాలన పూర్తిగా ఆన్‌లైన్ చేస్తున్నట్లు ప్రొఫెసర్ కుమార్ ప్రకటించారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి లావాదేవీలన్నీ ఆన్ లైన్ ద్వారానే జరుగుతాయని, పేస్లిప్, ఫాం 16 సహా ధ్రువపత్రాలన్నీ ఆన్ లైన్ లోనే డౌన్ లోడ్ చేసుకునే విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. పరిపాలనా,విద్య, పరిశోధనలు సహా అన్నిట్లోనూ ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఓయూలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రపంచం మెచ్చే ఆవిష్కరణలు జరగాలని, ఇందుకు ప్రతి అధ్యాపకుడు వ్యక్తిగత క్రమశిక్షణతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వేగంగా మారుతున్న ఆధునిక ప్రపంచంలో పోటీని తట్టుకునేలా నైపుణ్యాల వద్ధి జరగాలని ఇందుకు కొత్తతరం విద్యావిధానాలకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కోరారు. క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్‌లో వెయ్యిలోపు ర్యాంక్ సాధించే దిశగా టార్గెట్ తో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేంద్రనాయక్, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొ. శిరీష సహా ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్, బీఓఎస్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన డిప్యూటీ సీఎం ఆఫీసు అధికారులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆఫీసు అధికారులు నావిక హర్షే దీప్తిలు బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్ 19 లో గల కార్మిక నగర్, యూసుఫ్ గూడా బస్తీలలో సర్వే అధికారులతో కలిసి తిరిగి సర్వే వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, ఏఎంసీ బాలరాజు, కమల్, ఈ ఈ రాజకుమార్, డీపీఓ వెంకటకష్ణ, ఎస్ఈఈఈపీసీ మెంబర్లు పాల్గొన్నారు. సర్కిల్ 19 పరిధిలోగల అన్ని కాలనీలలో ఇంటి యజమానులను గుర్తించి స్టిక్కరింగ్ వేయటం పూర్తి చేశామని వచ్చిన అధికారులకు డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా వివరించారు.

రహదారిపై గుంతలతో ఇబ్బందులు





- పట్టింపులేని ప్రజా ప్రతినిధులు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్ మండి డివిజన్ లోని రవీంద్ర నగర్ ,శ్రీ చైతన్య స్కూల్ ఎదురుగా ఉన్న రహదారి మీదుగా గత 9 నెలల క్రితం నూతన రైన్ హర్ వెస్టింగ్ పైపు నిర్మాణం చేశారు. ఇలా నిర్మాణం కోసం తవ్విన రహదారి కనీసం పూడ్చక పోవడం తో గత్యంతరం లేక స్థానికులు కొంత మేరకు మట్టితో పూడ్చుకున్నారు. అయినా నేటికి పూర్తిస్థాయిలో రోడ్డు పూడ్చక పోవడంతో రహదారిపై ఒక వైపు మొత్తం మట్టితో గుంతలు గుంతలు ఏర్పడ్డాయి. మట్టితో దుమ్ము దుమ్ముగా అటుగా వెళ్లే వాహనదారులు ,వృద్ధులు, చిన్నా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే రహదారిలో శ్రీ చైతన్య స్కూల్ కూడా ఉండటం తో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిత్యం అవస్థలు పడుతున్నారు. పలుమా ర్లు వాహనాలు జారీ పడటం , స్కిడ్ కావడంతో చిన్న చితక ప్రమాదాలతో అదష్టవశాత్తూ బయట పడ్డామని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి, ఇంజినీరింగ్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర విడి గుంతలు పూడ్చి వేసి తారు రోడ్డు నిర్మాణం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రహదారి నుంచి తార్నాక వైపు , ఓయూ ఇఫ్లూ ,ఓయూ వైపుగా వేలాదిమంది ప్రయాణికులు ప్రయాణిస్తుం టారని.. ఇలా అసంపూర్తిగా పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలని, జాప్యం లేకుండా ,ఎస్టిమిషన్ అంటు కాలయాపన చేయకుండా తారు రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

ప్రజలు ఆహ్లాదాన్ని కోరుకుంటున్నారు

- ఐఖ్యా ఇన్‌ఫ్రా డెవలపర్స్



నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రజలు ఆహ్లాదాన్ని కోరుకుంటున్నారాని ఈ5 వరల్డ్‌కు అంకురార్పణ లో సంస్థ ప్రతినిధులు వెల్లడిం చారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా ఐకేఎఫ్ ఫైనాన్స్ వ్యవస్థాపకులు, ఈ5 వరల్డ్ ప్రమోటర్ వీజీకే ప్రసాద్,ఓపస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం వుప్పుటూరిలు ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ... రిసార్ట్ స్టైల్ లివింగ్‌లో సరికొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తున్నామని చెప్పారు. ఇది లగ్జరీ, వెల్నెస్, నేచర్ సమతుల్యతతో డిజైన్ చేసినట్టు తెలిపారు. ఇరవై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రిసార్ట్ ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. ప్రీమియం సౌకర్యాలు కలవన్నారు. ప్రకతి నుంచి స్ఫూర్తి పొందే ఆర్కిటెక్చర్ ఇక్కడ ప్రత్యేకత అన్నారు. దీనిని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. మొదటి దశలో 1 నుంచి 5 ఎకరాలు, రెండో దశలో 2 నుంచి 10 ఎకరాలు, మూడో దశలో 3 నుంచి 5 ఎకరాలు అభివృద్ధి చేయనున్నామన్నారు.ఐకేఎఫ్ ఫైనాన్స్ రూ. 2,356.99 కోట్లు మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన విశ్వసనీయ ఆర్థిక సంస్థ అన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు ఉంటాయని హైదరాబాద్‌లో లగ్జరీ లివింగ్‌ను మలుపు తిప్పేందుకు సిద్ధమవుతున్నామని చెప్పారు. విశాలమైన పచ్చని ప్రదేశాలు, గ్రీన్ గార్డెన్స్, నీటి వనరులు, నడక మార్గాలు ఉన్నాయన్నారు. పిల్లల కోసం ప్రత్యేక అడ్వెంచర్ ప్రదేశాలు, పెద్దలు, వృద్ధుల కోసం నేచర్ ట్రైల్స్, వెల్నెస్ లాంజ్లు ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్, అర్బన్ ప్లానర్, ఈ 5వరల్డ్ వ్యవస్థాపక సభ్యులు కీర్తి షా మాట్లాడుతూ.. ఈ5వరల్డ్ స్థిరమైన నిర్మాణం, వెల్నెస్ ఆధారిత జీవనశైలిలో ఉంటుందన్నారు. ఆధునిక సౌకర్యాలు ఆస్వాదిస్తూ.. ప్రకృతితో మళ్లీ కనెక్ట్ అయ్యేలా చేయడం తమ లక్ష్యమన్నారు. తమ స్టాండ్ ఏమిటంటే.. పర్యావరణానికి అనుకూలంగా ఉంటూ విలాసవంతమైన జీవనానికి ఒక నమూనాగా, సమకాలీన సౌకర్యాలతో సహజ ప్రకృతి దశ్యాలను మిళితం చేయడం అన్నారు. ఈ సమావేశంలో ఓపస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం వుప్పుటూరి, న్యాయవాది, బిజినెస్ కన్సల్టెంట్ దేవేంద్ర దాంగ్, ఈ5వరల్డ్ సేల్స్, బ్రాండ్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు తప్పని తిప్పలు

- సికింద్రాబాద్ సర్కిల్ 29లో 79,550 కుటుంబాలు..
- అనేక సందేహాలు, చిక్కు ప్రశ్నలు.. నివృత్తి చేసే దిక్కేవరు ?
- అమ్మో, 75 ప్రశ్నలు, 8 పేజీల సర్వే పేజిలా.. వివరాలు చెప్పేందుకు విసుకుంటున్న కొందరు..
- వివరాలు మీకెందుకివ్వాలంటూ పలువురు అభ్యంతరాలు
- సర్వేకు 30 నుంచి 40 నిమిషాల సమయం..





నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వే సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు వార్డ్‌లలో పూర్తి కావచ్చింది. ఈ సర్వే లో ఇటు స్థానిక అధికారులు, పర్యవేక్షణ చేస్తున్న ఉన్నత అధికారులు అనేక సవాళ్ళు ,సమస్యలు,చిక్కులు ,సందేహాలు ఎదుర్కొంటున్నారు.

సికింద్రాబాద్ సర్కిల్ 29లో 79, 550 కుటుంబాలు

సికింద్రాబాద్ సర్కిల్ 29 పరిధిలో ఉన్న 5 వార్డ్‌లలో ఈ నెల 6 నుంచి సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. సర్వేలో ఈ నెల 10 వరకు ఈ ఐదు వార్డ్‌ల పరిధిలో 79, 550 కుటుంబాలు ఉన్న ట్టు గుర్తించారు. ఇక కుటుంబల గుర్తింపు పూర్తికావడంతో ప్రస్తుతానికి గుర్తించిన కుటుంబల నుంచి పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరణ గత రెండు రోజుల నుండి ముమ్మరంగా సాగుతున్నది. ఈ ప్రక్రియ మరొక 10 రోజులు సాగనునట్టు తెలుస్తోంది.

ఎన్యూమరేటర్లకు ముప్పు తిప్పలు..

5 వార్డ్‌లలో 530 మంది ఎన్యూమరేటర్‌లు పనిచేస్తున్నారు. సదరు ఎన్యూ మరేటర్‌ల పర్యవేక్షణ కోసం 52 మంది సూపర్ వైజర్స్ ఉన్నారు. ఇక దీనిపై సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎస్.రవి కిరణ్, సికింద్రాబాద్ సర్కిల్ 29 డిప్యూటీ కమిషనర్ డి.సుభాష్ రావు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. ఒకొక్క ఎన్యూమరేటర్ 80 నుంచి 90 కుటుంబలు నివాసాలు 150 కుటుంబల వివరాలు సేకరించాల్సి ఉంది. ఈ సర్వేలో టీచర్స్ ,ఆశ, అంగన్వాడీ వర్కర్స్ ,ఆర్‌పీఎస్, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది ఇలా మొత్తం 600 మంది 5 వార్డ్‌లలో సర్వే వివరాలు సేకరణలో నిమగ్నమయ్యారు.

ఎన్యుమరేటర్‌లకు చుక్కలు చూపిస్తున్న స్థానికులు

ఇక సర్వేకు వెళ్లిన నివాసాలకు స్టిక్కర్స్ అతికించేందుకు వెళ్ళినప్పుడు కొందరి నుంచి మీకేం సంబంధం? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక్కడ ఎన్యుమరేటర్‌లలో కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సర్వే ఉన్న ప్రతి బ్లాక్ నింపడానికి కనీసం 20 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. కొన్నిచోట్ల యజమానుల వివరాలు తప్ప అద్దెకు ఉన్న వారి గురించి ఎందుకంటూ అడ్డుకుంటున్న సందర్భాలూ ఉన్నాయి. కొన్ని స్టిక్కర్స్ అతికించలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అమ్మో 75 ప్రశ్నలు ,8 పేజీల సర్వే పేజిలా.. అంటూ వివరాలు చెప్పేందుకు విసుకుంటున్నారు.

మధ్య తరగతి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు ,ఉద్యోగులు ఉపాధి కోసం వెళ్లడంతో సమస్యలు ఎదుర్కొంటు న్నారు. కొంతమంది ఎన్యుమరేటర్లకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఒకవైపు ఒత్తిడి రావడం, మరోవైపు స్థానికుల నుంచి వస్తున్న అనేక ప్రశ్నలు , అభ్యంతరాలు, చిక్కు ప్రశ్నలు , సందేహాలతో వీటిని నివృత్తి చేయలేక ఇటు ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. సర్వేలో పాల్గొంటున్న మహిళా ఉద్యోగులపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ సందేహాలు నివృత్తి చేయకుంటే, తప్పులు దొర్లితే తమ పరిస్థితి ఏంటి అంటూ స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల సర్వే సిబ్బంది ఒక్కరుగా వెళ్తితే నమ్మకపోవడంతో పాటుగా ఉన్నత స్థాయి వర్గాలు కనీసం గేట్లు తీయడం లేదని, స్పందించలేదని, ఇంకోందరు డోర్‌లు తెరవడానికి ఇష్టపడటం లేదని సర్వే చేస్తున్న వారు చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసిన సర్వే ఏమైంది.. మళ్ళీ ఈ సర్వే ఏంటి అని, వివరాలు ఇస్తే తమకేంటి ? అంటు వ్యక్తిగత వివరాలు ప్రజలు ఇవ్వడం లేదని సిబ్బంది వాపోతున్నారు. ఇంకొందరు కులం, మతం ,రాజకీయ నైపథ్యం, బ్యాంక్ రుణాలు, బ్యాంక్ బ్యాలెన్స్,ఆస్తుల వివరాలు అడిగినప్పుడు దాటవేయడంతో పాటుగా మీకెందుకు చెప్పాలం టూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. కొన్నిచోట్ల అతికించిన స్టిక్కర్స్ చించి వేస్తున్నారని సమాచారం. ఇక సర్వే కొన్ని వార్డ్‌లలో మధ్యాహ్నం తరువాత మందకొడిగా సాగుతోందని ,సర్వే ఫామ్స్ స్టిక్కర్స్ కొరత కూడా కాస్త ఉన్నట్లు తెలుస్తోంది. తమకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వలేదని స్థానికులు ఎన్యూమరేటర్లపై విరుచుకుపడుతున్న దుస్థితి ఉంది. ఇక కొందరు ఎన్యూమరేటర్లు అయితే ఒకే చోట ఉండి వివరాలు సేకరించడం, ప్రయివేటు వ్యక్తులను పెట్టుకొని వారికి కొంత నగదు ఇస్తూ తమ పనిని ఇతరుల ద్వారా చేయిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లాలాపేట్‌లో డేటా ఆన్‌లైన్‌కు ఏర్పాట్లు

ఇప్పటి వరకు సేకరించిన సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేసేందుకు ఈ నెల 14 నుంచి తార్నాక డివిజన్ పరిధిలో గల ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ నిత్యం 3 షిఫ్ట్ ద్వారా వివరాలు ఆన్‌లైన్ చేయనున్నారు.

భయం వద్దు.. నిర్భయంగా సర్వేకు సహకరించాలి



సికింద్రాబాద్ సర్కిల్ 29 పరిధిలో 5 వార్డ్‌లలో ఇప్పటి వరకు కుటుంబ సర్వే పూర్తయ్యింది. మొత్తం 79,550 కుటుం బలు ఉన్నాయి. ఇక కుటుంబ సభ్యుల పూర్తిస్థాయిలో వివరాలు సేకరిస్తు న్నాము. సంక్షేమ పథకాల పంపిణీ చేసేందుకు సర్వే చేస్తున్నాము. ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరిస్తూ వివరాలు ఇవ్వాలి. భయం వద్దు..నిర్భయంగా సర్వేకు సహకరించాలని కోరారు.

– సర్కిల్ 29 డీసీ డి.సుభాష్ రావు

శిశువిహార్ ఆయమ్మలకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- డైరెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్‌లోని స్టేట్ హెూమ్ శిశు సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న ఆయమ్మలకు, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనాలు నవంబర్ 13వ తారీకు వచ్చినప్పటికీ ఇవ్వలేదని, బుధవారం శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, రెండు నెలలుగా జీతాలకు బడ్జెట్ రాలేదని ,బడ్జెట్ ఎప్పుడు వస్తుందో తెలియదని, బడ్జెట్ రాగానే జీతాలు వెంటనే ఇస్తామని తెలపడం జరిగింది. రెండు నెలలుగా జీతాలు రాక ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు కట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పినప్పటికీ, బడ్జెట్ రానిదే మేము ఏమీ చేయలేము అని నాయకులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాపర్తి అశోక్ , వెంకటేష్, ఆయమ్మలు పాల్గొన్నారు.

నేడు టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక జైన్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కలెక్టర్ సీసీ నరేందర్, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లతో పాటు ఇతర ఉద్యోగులపై రైతుల పేరిట ఈనెల 11న వికారాబాద్‌లో జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగు లు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, పెన్సనర్లు, కార్మి కులు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తరపున తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బుధవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) నాయకత్వంలో జరిగిన జిల్లా సమావేశంలో సభ్యులు విక్రమ్ కుమార్, ఎం.బి. కృష్ణ యాదవ్, గండూరి వెంకట్, కె. శ్రీకాంత్, సత్యనారాయణ, కె.ఆర్. రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, ఖాలెద్ అహ్మద్, ముకిమ్ ఖురేషి తదితరులు పాల్గొని దోషులను బేషరతు గా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లోని కలెక్టరేట్ల వద్ద గురువారం హైదరాబాద్ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన చేపడతామని, విధులు నిర్వహిస్తున్న అధికారుల మీద దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని వారు తెలిపారు.

మా హాస్పిటల్‌కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు

- డాక్టర్ అన్నం శరత్‌రెడ్డి మాక్స్‌బీన్ ఫార్మాలో డైరెక్టర్ కాదు
- కేటీఆర్ వ్యాఖ్యలపై మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం క్లారిటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ హాస్పిటల్‌కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని మెడికవర్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ స్పష్టం చేశారు. శాసనసభా ప్రతిపక్ష అధినేత, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలపై మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం క్లారిటీ ఇచ్చింది. అనిల్‌కృష్ణ మాట్లాడుతూ మొట్టమొదటి తమ ప్రస్థానం హైటెక్ సిటీలో మాజీ సీఎం కేసీఆర్ మాక్స్ క్యూర్ హాస్పిటల్స్‌ను ప్రారంభించారనీ, తదనంతరం మెడికవర్ హాస్పిటల్స్-స్వీడిష్ (యూరోపి యాన్) కంపెనీ వారికి మెజారిటీ స్టేక్ ఇచ్చినట్టు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో సేవలందిస్తున్నట్టు తెలిపారు. తమ హాస్పిటల్ 13 దేశాల్లో సేవలందిస్తోందని తెలిపారు. ఉన్నతమైన వైద్య సేవలం దిస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకెళు న్నట్టు తెలిపారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అన్నం శరత్ రెడ్డి, మాక్స్‌బీన్ ఫార్మాలో డైరెక్టర్ కాదని తెలిపారు. కేటీఆర్ మెడికవర్ హాస్పిటల్స్ గురించి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడు, శరద్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి ప్రముఖులు, ఆధ్యాత్మిక నాయకుడు చిన్న జీయర్ స్వామి వంటి వారితో హాస్పిటల్స్ ప్రారంభించడం తమకు గౌరవప్రదం అన్నారు. వీరితో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిం చడానికి ఎల్ల వేళలా ముందుంటాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అన్నం శరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారులు కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి, ఆమె భర్త బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గం నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ పార్టీ నేతలు బుధవారం బంజారాహిల్స్ బీఆర్ఎస్ పార్టీ భవన్‌లో పుష్పాంజలి ఘటించారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



బీఆర్ఎస్వీ అధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-ఓయూ

లగచర్ల గ్రామంలో అక్రమంగా అరెస్టు చేసిన రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. అరెస్టులను నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మెటాపోతుల రమేష్, చాటారి దశరథ ,జంగయ్య కొంపెల్లి నరేష్, నాగారం ప్రశాంత్ ,శ్రీను నాయక్ ,క్యాదాసి రవి ,శ్రీకాంత్ ముదిరాజ్ ,కోదాటి నాగేంద్రరావు ,అవినాష్ , పవన్ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలిండియా సీనియర్ నేషనల్‌కు కట్ట మణిశంకర్ ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

చౌటుప్పల్‌లోని డాక్టర్ ముసుకు మధుసూదన్ రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్‌లో చదువుతున్న కట్ట మణిశంకర్ సబ్జీ మండి వీరాభిమన్యు అంశాల నుంచి కట్ట లింగం కుమారుడు కట్ట మణిశంకర్ సుల్తాన్ సాయి ప్లే గ్రౌండ్‌లో జరిగిన హైదరాబాద్ జిల్లా రెజ్లింగ్ చాంపియన్షిప్ రాష్ట్ర చాంపియన్షిప్‌లో ఇటీవల బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. డిసెంబర్ 6వ తేదీన బెంగళూరులో జరగనున్న ఆలిండియా సీనియర్ నేషనల్ కోసం ఎంపికయ్యారు. మణిశంకర్‌ను సబ్జీ మండి వీరాభిమన్యు వ్యాయామశాల వారు అభినందించి నేషనల్స్‌లోనూ బంగారి పతకం సాధించాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

చదరంగంలో సత్తా చాటిన విద్యార్థిని



నవతెలంగాణ-ఉప్పల్

తమిళనాడులోని హొసూర్‌లో నవంబర్ 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగిన 40వ జాతీయ చదరంగం పోటీలలో అండర్-15 కేటగిరి సబ్ జూనియర్ బాలిక విభాగానికి చెందిన టోర్నమెంట్‌లో ఉప్పల్‌కు చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థిని శరణ్య ఆరవ స్థానం కైవసం చేసుకున్నది. 25 వేల రూపాయల నగదు బహుమతి పొందింది. ఈ ఘనత సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ జోసఫ్ పసల, ఉపాధ్యాయ బృందం ఎంతగానో అభినందించారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి: కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ.. ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కి వినతిపత్రం అందజేశారు. నగర్ కుమ్మరి కుంట, బొడ్రాయి ప్రాంతంలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ సీసీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, మల్లికార్జున్ నగర్ నుంచి అవ్‌ట్లెట్ పోయే పైపులైను వెంటనే మార్చాలని, హైకోర్టు కాలనీ హెచ్ఎంటీ నగర్ చెరువుకు, మల్లికార్జున్ నగర్ కాలనీకి మధ్యలో ఉన్న ప్రహరీ చైన్ లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

డివిజన్ డ్రయినేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు..



- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాప్రా

ఎన్నో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీసాయి ఎన్‌క్లేవ్‌లో డ్రయినేజీ సమస్య పరిష్కారానికి నోచుకుంది. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో డ్రయినేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. దీంతో బుధవారం కాప్రా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు, మందుముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగేషు, మేడ్చల్ అగ్రికల్చర్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, తోటకూర శ్రీకాంత్, డైరెక్టర్ పూర్ణ యాదవ్ మేడ్చల్ అగ్రికల్చర్ మాజీ డైరెక్టర్ కొబ్బరి నాగరాజు, ఎస్సీ సెల్ చైర్మన్ కాప్రా వినోద్, పి.మల్లారెడ్డి, బాబురావు, శ్రీధర్ రెడ్డి, రాజన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు స్థలాన్ని పరిశీలించిన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ విషయం తెలుసుకున్నా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పంబల్ల సరిత రమేష్‌లు కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌కు సమాచారం అందజేశారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డును పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఎలాంటి సమస్యనైనా ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. సమీప కాలనీ వాసులు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా రోడ్డు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు సమస్యను హైడ్రా అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో సమస్య పరిష్కారమైందన్నారు. రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, గండి ఓం ప్రకాష్ గౌడ్, గండి శ్రీధర్ పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ కాలనీలోని రోడ్ నంబర్ 3లో 26 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా రోజులుగా రోడ్ పనులు చేయక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణములో నూతన సీసీ రోడ్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. జరుగుతున్న రోడ్డు పనుల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, కాలనీ ప్రెసిడెంట్ విజయ్, బాలాజీ, వెంకటేష్, స్వామి, స్థానిక కాలనీ వాసులు, బీజేపీ నాయకులు ఓంప్రకాష్, సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సదర్లాండ్ ఎంఎన్‌సీ కంపెనీ తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్‌లోని సదర్లాండ్ మల్టీ నేషనల్ కంపెనీని బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక తనిఖీ చేశారు. కంపెనీలో ఫ్రెషర్స్, గ్రాడ్యుయేట్స్ కోసం దాదాపు 500 జాబ్ ఖాళీలు ఉన్నట్టు గుర్తించారు. ఉద్యోగం అవసరమైన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని రాధిక కోరారు.

'క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలి'



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ప్రభుత్వరంగంలో క్రీడాకారులకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించాలని విజ్ఞానభారతి ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ డా. జి.మనోహర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా గత నెలలో జరిగిన తేజస్-2024 వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో సేట్ లెవెల్ వాలీబాల్ పోటీలో వీబీఐటీ జట్టు ప్రథమ స్థానం సాధించినందు క్రీడాకారులకు సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు క్రీడా దుస్తులు ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ టోర్న మెంట్లో మొత్తం 24 కళాశాలల జట్లు పాల్గొనగా చివరిగా జరిగిన మ్యాచ్‌లో వీబీఐటీ జట్టు వీజేఐటీ జట్టుపై 2-01 తేడాతో గెలిచి ప్రథమస్థానం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఏం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నీలిమ, సివిల్ హెచ్ఓడి రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వెంకట్, పాషా, మహేష్, శివ క్రీడాకారులు తదితరులు పాల్గొనారు.

ఏడాది బాబుకు ఇండియన్ రోబోటిక్ సర్జరీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేవలం ఏడాది వయసున్న బాబుకు అత్యాధునిక ఇండియన్ రోబోటిక్ టెక్నాలజీ ఉపయోగించి అరుదైన కిడ్నీ శస్త్రచికిత్సను నగరంలోని ప్రీతి యూరాలజీ కిడ్నీ ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.చంద్రమోహన్ చేశారు. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన క్యాబ్ డ్రైవర్ కుమారుడికి ఇప్పుడు ఏడాది వయసు. అతడికి పుట్టుకతోనే రెండు కిడ్నీల్లో వాపు ఉంది. చికిత్స చేయకపోతే.. మూత్రపిండాల పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. ఈ కేసులో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో రూపొందించిన ఎస్ఎస్ఐ మంత్ర అనే రోబోటిక్ సిస్టంతో శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ చంద్రమోహన్ నిర్ణయించారు. రెండు కిడ్నీలకు శస్త్రచికిత్స చేయడానికి కేవలం నాలుగు చిన్న రంధ్రాలు మాత్రమే చేశారు. ఏడాది మాత్రమే వయసున్న ఈ బాబుకు కేవలం నాలుగు రంధ్రాలు చేసి, డాక్టర్ చంద్రమోహన్ రెండు కిడ్నీలకూ శస్త్రచికిత్స చేశారు. దీనివల్ల ఎనస్థీషియా ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం తప్పింది. ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండక్కర్లేదు. రోగి కుటుంబానికి ముప్పు తగ్గడంతో పాటు ఖర్చు కూడా గణనీయంగా తగ్గింది. "కేవలం ఏడాది వయసున్న బాబుకు ఈ శస్త్రచికిత్స చేయడం చాలా సంక్లిష్టం. ఎందుకంటే ఇందులో కచ్చితత్వం చాలా అవసరం. కానీ దీనివల్ల ప్రయోజనాలు చాలా ఉన్నాయి. రెండు వైపులకూ కలిపి ఒకే సెట్ రంధ్రాలు చేయడం వల్ల బాబును ఆస్పత్రిలో ఉంచాల్సిన సమయం కూడా తగ్గింది. వేగంగా కోలుకున్నాడు. ఇది అంతర్జాతీయ స్థాయిలో కూడా చాలా అరుదైన టెక్నిక్" అని డాక్టర్ చంద్రమోహన్ వివరించారు. కాగా శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత కేవలం 24 గంటల్లోనే బాబును డిశ్చార్జి చేశారు.

సాంకేతిక, శాస్త్రీయ పద్ధతిని వినియోగించుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్
- పంట సాగుబడిపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-శామీర్‌పేట

సాంకేతికత పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతిని వినియోగించుకొని పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ రైతులకు సూచించారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో ఇక్రిశాట్ వారి ఆధ్వర్యంలో పంట సాగుబడిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ.. అధికారులు, శాస్త్రవేత్తల సూచన మేరకు భూమిలో పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పరిపుష్టి పొందాలని రైతులకు తెలిపారు. గతంలో ఇక్రిశాట్ వారు కేశవరం, నాగిశెట్టిపల్లి గ్రామాలలో రైతుల వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు సేకరించి భూసారా పరీక్షలు నిర్వహించారు. ఆ భూసార పరీక్షలకు సంబంధించి పత్రాలను ఈ సందర్భంగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ ఎంపీటీసీ గోనే హనుమంత రెడ్డి, ఏలూరి కొమరయ్య, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, ఉడతల కష్ణ, బలరాం చారి, శ్రీనివాస్ రెడ్డి, బొమ్మలపల్లి శ్రీశైలం, సుధాకర్, రామస్వామి, బొమ్మలపల్లి మైసయ్య యాదవ్, భూమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మాజీ మేయర్ జన్మదిన వేడుకలు

- శ్రీశైలం క్షేత్రంలో వృద్ధాశ్రమాలలో అన్నదానం

నవతెలంగాణ-జవహర్ నగర్





జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీశైలం మహాక్షేత్రంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు అన్నదానం చేశారు. జవహర్ నగర్‌లో కావ్య జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు బాలాజీ నగర్, నాగారంలో ఆదర్శ వృద్ధాశ్రమాలలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమం నిర్వాహకులు బాల్ రెడ్డి, వృద్ధుల సమక్షంలో భారీ కేకను కట్ చేసి మేకల కావ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్ ఆలూరి సంగీత రాజశేఖర్, నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, బోయినపల్లి నర్సింహా, బాల నర్సింహా, శేఖర్, నాగరాజు, అశోక్ గౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డయాబెటిస్‌పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా లయన్స్ జిల్లా 320హెచ్ డయాబెటిస్ అవగాహన ర్యాలీని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. కాప్రా మునిసిపల్ కార్యాలయం నుంచి రాధికా ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీని సిఐ జి.అంజయ్య జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిజి లయన్ ఎన్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. నర్సింగ్ విద్యార్థులు, లయన్స్ సభ్యులతో కూడిన సుమారు 250 మంది ర్యాలీలో పాల్గొన్నారు. ఆకర్షణీయమైన నినాదాలు, ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ఉత్సాహంగా వీధుల గుండా కవాతు చేశారు. డయాబెటిస్ నివారణ, నిర్వహణ ముందస్తుగా గుర్తించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజ ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి లయన్స్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగం. ఈ సంస్థ ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, డయాబెటిస్ బారిన పడిన వారికి సహాయంతో సహా వివిధ సేవా కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటోంది. సమాజ సానుకూల ప్రభావం చూపడానికి లయన్స్ సభ్యులు కట్టుబడి ఉన్నామని డిజి లయన్ ఎన్ మనోహర్ రెడ్డి అన్నారు. "ఈ ర్యాలీ డయాబెటిస్ గురించి అవగాహన కల్పించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ఒక అడుగు మాత్రమే. లయన్స్ సభ్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్థానిక అధికారుల సమిష్టి కృషితో ర్యాలీ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.

జవహర్ నగర్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చండీ హెూమంలో ప్రత్యేక పూజలు చేసినట్లు కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ దంపతులు తెలిపారు. బుధవారం చెన్నాపురంలోని వారి స్వగృహంలో హిందూ సాంప్రదాయాలలో ముఖ్యమైన చండీ హెూమం వేద పండితుల సమక్షంలో యాగా క్రతువు నిర్వహించారు. ఈ హెూమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయాలను గౌరవించాలని మన భవిష్యత్ తరాలకు తెలియపరచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు బింగి లావణ్య సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. చండీ హెూమం చేయడం వలన దుర్గామాత యొక్క కరుణ కటాక్షాలు, కోరిన కోరికలు తీరడంతో పాటు ఆర్థిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, కుటుంబంలో శాంతి నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్లు గొడుగు వేణు, శారదా మనోధర్ రెడ్డి, మారగోని నాగరాణి వెంకటేష్ గౌడ్, మేక లలితయాదవ్, స్థానిక నాయకులు, ప్రజలు, బంధుమిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలని వాసులు బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. శ్రీ సాయి నగర్ కాలనీలో 3ఫేస్ విద్యుత్ సరఫరా, కరెంట్ స్థంబాలు మార్చుట, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ ఏర్పాటు చేయాలని, పలు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యలను విన్నవెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల గురించి వివరించారు. త్వరలో సంబంధిత అధికారులతో కలసి కాలనిలో పర్యటిస్తానని, సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాంపే చంద్రమౌళి, బుగ్గ ఉపేందర్, రమేష్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క డంప్‌ను తొలగించాలి



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ-చర్లపల్లి

చెరువులో నుంచి తీసిన గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులకు ఆదేశించారు. చెరువులో నుంచి తీసిన గుర్రపు డెక్కను, చెరువు కట్టపై వదిలేయడంతో బుధవారం కార్పొరేటర్ అధికారులను స్థానికులతో కలిసి సందర్శించారు. నాచారం హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు నుంచి సుమారు 100 ఎకరాలలో గుర్రపుడెక్క పూర్తిగా నిండి ఉంది. 20 రోజుల క్రితం తొలగింపు పనులు పూర్తయ్యాయి. కానీ చెరువులో నుంచి తీసిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వదిలేయడంతో దోమల సమస్యతో డెంగ్యూ, మలేరియా రోగాలు, దుర్వాసన వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలిపారు. వెంటనే గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, తాడికొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన అడిషనల్ కమిషనర్



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామా జిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజ కీయ, కుల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అధికారి ఎస్.సరోజను అడిషనల్ కమిషనర్ కాప్రా సర్కిల్ నోడల్ అధికారిగా నియమించారు. ఇందులో భాగంగా ఎస్.సరోజ బుధవారం కాప్రా సర్కిల్ పరిధిలో ఏఎస్ రావు నగర్ డివిజన్లోని శ్రీలక్ష్మి రెసిడెన్సీ, అనుపురంలో సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ ఆనంద్, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశోక్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై కౌన్సిలర్ ఆగ్రహం



నవతెలంగాణ-కీసర

11-కెవి వైర్లను తగులుతున చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది కొట్టివేశారు. కొట్టిన కొమ్మలను రోడ్డు మధ్యలో వదిలేయడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నాగారం మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్ల కొమ్మలను రోడ్డుపై వేసిన వాటిని తీసివేయలని ఏఈతో మాట్లాడినప్పుడు ఏఈ నిర్లక్ష్యంగా స్పందించినట్టు పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను ఎలా వినియోగిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా మున్సిపల్ సిబ్బందికి ప్రతిసారి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-కీసర

కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, లింగంపల్లి గ్రామం గ్రామానికి చెందిన కె.సుమన్ తన స్వస్థలం నుంచి ఉదయం 6 గంటలకు అతని భార్య రోషిణి (23), కుమార్తె వైష్ణవి(2) తన స్వంత కారులో కారులో కీసర ఔటర్ రింగ్ రోడ్డు పై ఉప్పల్‌కు వెళుతుండగా ఎదురుగా ఉన్న వాహనాన్ని ఢీకొట్టాడు. అతని భార్యకి దవడపై గాయం అయ్యింది. పోలీస్‌లకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా అప్పటికే రోషిణి చనిపోయిందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు.

మల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11కేవి నోమా ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మల్లాపూర్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చాణిక్య నగర్, సూర్యా నగర్, గోకుల్ నగర్, చాణిక్య పూరి, మోడీ వెంచర్స్, చండియా నగర్, బాబా నగర్‌లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ-చర్లపల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

బౌరంపేట్, బౌరంపేట్ విలేజ్ ఫీడర్ లో కొత్త సర్వీస్ కనెక్షన్లు మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉదయం 10.30 గం నుండి మధ్యాహ్నం 1.30 గం వరకు .అలాగే మధ్యాహ్నం 2.30 గం నుండి మధ్యాహ్నం 4.30 గం ని వరకు కేవిఆర్ కాలనీ,స్ప్రింగ్ వుడ్,జేఎస్ ఎస్ విల్లాలు, స్టెర్లింగ్ హెూమ్‌లు, ప్రణీత్ నేచర్ బౌంటీ మొదలైన ప్రాంతం లో అలాగే బౌరంపేట్ విలేజ్ పరిధిలో లో ల్యాండ్మార్క్ 2, కీర్తి హెూమ్స్, అక్షయ్ డెవలపర్స్, బ్లోమ్స్, ప్రణీత్ మీడోస్, మొదలైన ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి. సాయి కిరణ్ తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆటో రవి సోదరుని కుమార్తె.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాచుపల్లి గ్రామ వాసులు రాములు ముదిరాజ్ కుమార్తె , దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిద్దెల సీతారాం రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సర్వేకొచ్చే ముందు సమాచారమివ్వండి



- డాక్యుమెంట్లు అందుబాటులో ఉండేలా చూడండి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్య దేవరాజన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సర్వేకు వచ్చే సమయాన్ని ముందుగానే కుటుంబాలకు తెలిపి, అవసరమైన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్య దేవరాజన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సర్వే నోడల్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా వీసీ హాల్‌లో కుటుంబ సర్వే, ధాన్యం సేకరణ అంశాలపై జిల్లా కలెక్టర్ గౌతంతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజన్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ముందుగానే సర్వే సమయాన్ని, అవసరమైన డాక్యుమెంట్లను అందుబాటులో పెట్టుకునేలా ఎన్యుమరేటర్ల ద్వారా ఇంటింటికీ తెలిపేందుకు చర్యలు తీసుకోవాలని సర్వే నోడల్ అధికారులకు సూచించారు. ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్లు చూసి తప్పులు జరుగకుండా ప్రొఫార్మాలను పూరించాలనీ, ఏదైనా సందేహం ఉంటే సూపర్‌వైజర్, నోడల్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసుకుని సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో వలసదారులు ఎక్కువగా ఉన్నందున వారు స్వచ్ఛందంగా కోరిన చోట నమోదు చేయించాలన్నారు. ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యులతో సౌమ్యంగా మాట్లాడి సమాధానాలు తెలుసుకుంటూ, ప్రత్యేక్షంగా పరిశీలించిన అంశాలను ప్రొఫార్మాలో కొంత వరకు పూరించాలన్నారు. సర్వే నిర్వహణలో కలిగే సమస్యలను నోడల్ అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. అంతకు ముందు జిల్లా నోడల్ అధికారులతో తమ పరిధిలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎదురయ్యే ఇబ్బందులను, సమస్యల గురించి నోడల్ అధికారులతో మాట్లాడారు. సర్వే సమాచారాన్ని దివ్య దేవరాజన్‌కు కలెక్టర్ గౌతం సవివరంగా వివరించారు. జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలు ఉన్నందున, సర్వే పూర్తి కావడానికి ఇంకా కొంత సమయం అవసరమవుతుందని తెలిపారు. ఈ సమవేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓలు సైదులు, శ్యాంప్రకాష్, డీఆర్డీఓ సాంబశివ రావు, జిల్లా ఎస్సీ అభివద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖధికారి స్వర్ణలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరా డీఎం సుగుణబాయి, జిల్లా యువజన అధికారి గోపాల్‌రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖాధికారి ప్రశాంత్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి బాబు మోసిస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని ఇందిరామహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించి, పదార్థాలను రుచి చూశారు.

క్రీడా రంగానికి కేరాఫ్‌గా 'కుత్బుల్లాపూర్' అభివృద్ధి



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

క్రీడా రంగానికి కేరాఫ్‌గా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద్ అన్నారు. ఈ మేరకు బుధవారం గాజులరామారం డివిజన్ గాజులరామారం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగు తున్న క్రీడా మైదాన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి క్రీడలంటే కుత్బుల్లాపూర్, కుత్బుల్లాపూర్ అంటే క్రీడలు అనే విధంగా చేయాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో క్రీడాకారులకు సరైన ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఈఈ. క్రిష్ణప్ప, డిఈ.రూపాదేవి, ఏఈ కళ్యాణ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త వాలంటిన్ హాయ్..

కుత్బుల్లాపూర్: 130 - సుభాష్ నగర్ డివిజన్ , సూరారం కాలనీలోని లూయిస్ బ్రెయిలీ భవనం నందు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "వాలెంటిన్ హాయ్" జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై "వాలెంటిన్ హాయ్" చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1784లో ప్రపంచంలోనే మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త "వాలెంటిన్ హాయ్" అని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి "వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్" సంఘ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో కూడా "వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్" సంఘం సభ్యులకు నా మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పలువురు అంధులు, వికలాంగులకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ.. "ప్రజా సంక్షేమం కోసం నేనున్నానంటూ ఎప్పడూ ముందుండే నాయకులు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. దివ్యాంగుల బస్ పాస్ కోసం అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడిన నాయకులు మన ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. అదేవిధంగా సూరారం కాలనీకి బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని కోరగా వెంటనే స్పందించి బస్సు సర్వీసులను పునఃప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మా వెంటే ఉంటూ మా సంక్షేమానికి కృషిచేసే ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు పెద్ద వెంకటస్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



అధికారులపై దాడి హేయమైన చర్య

- ఐ.ఎన్.టి.యు.సి రాష్ట ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వికారాబాద్ జిల్లా(కొడంగల్) లగచర్ల గ్రామంలో ఫార్మా కోసం భూసేకరణకై వెళ్లిన కలెక్టరేట్ కార్యాలయ ఉన్నతాధికారులపై దాడి చేయడం హేమమైన చర్య అని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు దాడిని నిరసిస్తూ గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బందితో కలిసి నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిగా ఉండే అధికారుల పై దాడిని సభ్య సమాజం అసహ్యించుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చూడలేక అభివృద్ధి ఓర్వలేని మూర్ఖులు ఈ దాడికి పాల్పడుతున్నారని విమర్శించారు. వెంటనే విచారణ జరిపి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపక్షాలు రైతులను, ప్రజలను రెచ్చగొడుతున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు. సి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు ఎం.జనార్ధన్, నాయకులు సమ్మయ్యయాదవ్,శ్రీను తదితరులు పాల్గొని నిరసనక మద్దతు తెలిపారు.

రాజలింగంగౌడ్ మృతి తీరని లోటు..

జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ బస్తీ వ్యవస్థాపకులు, సంఘ సేవకులు దుర్గం రాజలింగంగౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాలమరణం చెందడం తీరనిలోటని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ విచారం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన, కుత్బుల్లాపూర్ గౌడ సంఘం సభ్యులు బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని ఆయన పార్థివదేహం పై పుష్ప గుచ్ఛాన్ని పెట్టి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి శ్రీనివాస్ నగర్ మీసేవ ప్రాంతంలో నివసిస్తూ ప్రజల అవసరాలను అభివృద్ధిలో భాగస్వాములై అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు.కల్లుగీత కార్మికులను సమీకరించి శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో గీత సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర రాజలింగం గౌడ్ వహించారని మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మకల్లుగీత సహకార సంఘం సంఘం డైరెక్టర్ల బృందం విటల్ గౌడ్,పెద్దబాల్ అంజన్ గౌడ్, డి.సాయిగౌడ్, మహేష్ గౌడ్ సుభాష్ నగర్ బిసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బస్తీ వాసులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఉన్నతాధికారుల సూచనల మేరకు.. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస రావు, ఆటో డ్రైవర్‌లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. కూకట్‌పల్లిలోని ఆటో స్టాండ్‌లను, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్‌లు సిబ్బందితో కలిసి, రెండు ఆటో స్టాండ్‌లను విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడిస్తూ.. హౌసింగ్ బోర్డ్, కూకట్‌పల్లి ఆటో స్టాండ్‌లలోఆటో డ్రైవర్లను కలిసి ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ... సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ ఆటో లోని ప్రయాణికులకు, రోడ్డుపై వెళ్ళే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలకు గురి కాకుండా, తగు సూచనలు చేశారు. ఇటీవల జరిగిన పలు సంఘటనలు ఆటో డ్రైవర్ల పాత్ర పై ఆటో డ్రైవర్లకు వివరించారు. అలాగే ఆటో స్టాండ్‌లలో ఉండే మొత్తం మొత్తం ఆటోల జాబితాను సేకరించారు. ఆటో స్టాండ్‌ల నుండి నడుస్తున్న మొత్తం ఆటోలు, కూకట్‌పల్లి,మూసా పెట్, అడ్డగుట్ట, కేపీహెచ్‌బీ ఆటో స్టాండ్‌లలోని ఆటోల రిజిస్ట్రేషన్ నంబర్‌లతో పాటు.. ఆటో యజమాని, డ్రైవర్ల వివరాలు పోలీసులు సేకరించారు.


రోడ్డు పనులను పరిశీలించిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 15 సి బ్లాక్ లోని రోడ్డు పనులను, స్థానిక శాసనసభ్యులు ఆరెకేపూడి గాంధీ ఆదేశాల మేరకు.. కాలని వాసులతో కలిసి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని అన్నారు. పాపిరెడ్డి నగర్‌లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, కృష్ణమూర్తి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్, సాయిబాబా, లక్ష్మణ్ మేస్త్రి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం జరిగింది. బుధవారం సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జనరల్ బాడీ సమా వేశంను నిర్వహించారు. సంఘం నూతన కమిటీ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎస్.లక్మారెడ్డి ప్రకటి ంచారు. అధ్యక్షునిగా కనకం కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి గా టి.అశోక్ రెడ్డి, టీఏఎస్ ఆర్.గుప్తా, కార్యనిర్వాహణా ధికారి జి. సూర్యకళ, కోశాధికారి జయంత్. ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ స్వామి, ఎం. స్వామకుమారి, జయసేన్యరెడ్డి, కె.లక్ష్మణ్ రావు, సంయుక్త కార్యదర్శి కే. జానకి, ఝాన్సీ లక్ష్మీబాయి, జి.యాదగిరి, డి.పవన్ కుమార్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కన కం కొమురెల్లి మాట్లాడుతూ టీఎన్‌జీఓఎస్ గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటీ సభ్యులమైన తమకు 2008లో రంగారెడ్డి జిల్లా గోపన్న పల్లి గ్రామం సర్వే నెం. 36,37లో 189 ఎకరాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిం చిదని తెలిపారు. లాటరీలో ప్లాట్లు దక్కని కొంతమంది హైకోర్టులో కేసులు వేశారని తెలిపారు. దీంతో లాటరీ ఆ ద్వారా ప్లాట్లు పొందిన సభ్యులు ఇండ్లు నిర్మించుకోలేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడంతో మాకు న్యాయం జరుగుతుందని బావించిన.. ఇప్పటి వరకు జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ సస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాలనీలలో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తా..



- పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై బుధవారం పీఏసీ చైర్మెన్‌ని వివేకానంద నగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ సానుకూలంగా స్పందించారు. అనంతరం రాంనరేష్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చలని, అవసరమున్న చోట యూజిడి పైప్ లైన్లు వేయాలన్నారు. అలాగే విధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలోనే రాం నరేష్ నగర్ కాలనీలో పర్యటిస్తానని, రాం నరేష్ నగర్ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రయినేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. త్వరలనే అవసరమున్న చోట యూజీడీ పైప్ లైన్‌లుఏర్పాటు చేస్తామన్నారు. డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి.. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని పనులను దశల వారిగా పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువసామన్నారు. డ్రయినేజీ వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. కాలనీలో అవసరమున్న చోట విధి దీపాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విధి దీపాలను సక్రమంగా వెలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాం నరేష్ నగర్ కాలనీ వాసులు పోతుల రాజేందర్, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, చాట్ల రవి, బ్రహ్మయ్య మహేందర్ రెడ్డి, రాజా నరేంద్ర, అర్జున్ రెడ్డి, మల్లారెడ్డి, మురళి, బుజంగం, సంతోష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవం...

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ రాహుల్ ఆధ్వర్యంలో.. వారి స్వగృహంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అయ్యప్ప స్వాములు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో అకస్మాత్తుగా ఏర్పడిన గుంతను ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ సీఐ జానయ్య, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఎస్ఈ చిన్న రెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం ప్రభాకర్ రావు , ఇతర అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. అనంతరం రోడ్డు మరమత్తులు పనులను చేపట్టి, రోడ్డుపై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిది నిజాం పేట్ రోడ్డులో అకస్మాత్తుగా గుంత ఏర్పడగా వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టి.. రోడ్డు పునరుద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను చేపట్టా రన్నారు. ప్రజలకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజా సౌకర్యార్థం మరమ్మత్తు పనులను స్వయంగా దగ్గరుండి రోడ్డు పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మళ్ళీ ఇలాంటివి పునరా వృతం కాకుండా చూడాలని అధికారులకు కార్పొరేటర్ తెలియజేశారు. తక్షణ రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు అందు బాటులో ఉండాల న్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎల్బీనగర్ - మహేశ్వరం
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ - చంపాపేట్

మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి వారి ఫోటో జ్ఞాపికను అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, సుబ్బారు సందీప్ కుమార్, రాఘవేందర్ రెడ్డి, పల్లెల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వే బాధ్యతాయుతంగా నిర్వహించాలి : మేయర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల, సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సర్వేను అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, కమిషనర్ సరస్వతిలు సూచించారు. తర్వాత సర్వేలో పాల్గొన్న నూమరేటర్లకు జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ జంక్షన్ నుండి బండ్లగూడ తాజా టిఫిన్ సెంటర్ వరకు కోటి ఐదు లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టిన బీటీ రోడ్డు పనులకు కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఎన్నో సమస్యలు ప్రధానంగా పట్టిపీడిస్తున్నాయని, వాటిని గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. నూతనంగా చేపడుతున్న రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, సతీశ్ యాదవ్, శిల్ప, ఆజాద్, రంజిత్, శ్రీధర్, అధికారులు డీ.ఈ. కనకయ్య, ఏ.ఈ.దీపక్, ఏఈ దీపక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాయకులు వస్పరి మల్లేష్, డప్పు రాజు, రావుల శ్రీనివాస్ గౌడ్, రాధిక, సంతు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన కమిషనర్ పంకజం



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అధికారి ఎస్.పంకజ, అడిషనల్ కమిషనర్, హయత్ నగర్ ఎల్బీనగర్ మరియు సరూర్‌నగర్ సర్కిల్స్‌లకు నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్.పంకజ, అడిషనల్ కమిషనర్ నోడల్ అధికారి హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని మన్సురాబాద్ డివిజన్ లోని రాగాల ఎంక్లేవ్ మరియు సహారా ఎస్టేట్ లో సర్వే ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. బలరాం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, బెల్టులు పంపిణీ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు కమ్మగూడ శ్రీశ్రీ నగర్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల తాగునీటి కోసం కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య తన సొంత ఖర్చుతో వాటర్ ప్యూరీఫైర్ ఏర్పాటు చేయించి బుధవారం ప్రారంభించారు. తర్వాత విద్యార్థులకు ఉచితంగా షూ, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్నారని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాల్సిన బాధ్యత మనందరీపై ఉందన్నారు.

నైతిక బాధ్యతతో తాగునీటి ప్యూరీఫైర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ భిక్షపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు తావు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గిరిజన రైతులను జైలుపాలు చేస్తున్న కాంగ్రెస్'



నవతెలంగాణ-చంపాపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ.. అమాయక గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి 16 మందిని జైలు పాలు చేసిందని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ ఆరోపించారు. సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో సైదాబాద్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాసవికంగా పోలీస్ అధికార యంత్రాంగంతో దాడులు చేయించి, భయంకరమైన వాతావరణ సృష్టించి అమాయక గిరిజనులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన తండా, లగచర్ల రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలలో లంబాడ గిరిజనులు భయాందోళనతో తమ సొంత గుడాలను, తండాలను వదిలి బంధువుల ఇండ్లలో తలదాచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల బాగు కోసం ఫార్మా కంపెనీల పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. భూముల విలువ పెంచుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి కుట్రలో భాగంగా గిరిజన రైతులను రెచ్చగొట్టి బలి పశువును చేసి ఈరోజు ఖైదీలుగా చేశారని మండిపడ్డారు. అక్కడ ఉన్న రైతులు ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ.. ప్రజల అభిప్రాయం లెక్కచేయడం లేదన్నారు. అమాయక గిరిజనులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో అన్ని గిరిజన సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రి బాయి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమావత్ దేవుల నాయక్, విద్యార్థి నాయకుడు ధరావత్ రామ్ నాయక్, పీక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హాశిష్ ఆయిల్‌తో దొరికిన ముగ్గురు

- 3.319గ్రాముల హాశిష్ ఆయిల్.. 3సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-హయత్ నగర్


నక్సలిజం నుండి జనజీవన స్రవంతిలో కలిసి డబ్బు కోసం మళ్ళీ వక్ర మార్గంలో నడుస్తున్న వ్యక్తితో పాటు మరో ఇద్దరిని ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ పట్నం, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వంతాల నారాయణ అలియాస్ సిద్ధు, వంతాల రమేష్, కిల్లో అర్జున్ లు ఒకే ప్రాంత వాసులు. వంతాల నారాయణ గతంలో నక్సలైట్ల దళంలో పనిచేసి జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు. అదే ప్రాంతానికి చెందిన శివ అనే వ్యక్తి వారి ముగ్గురికి హాశిష్ ఆయిల్‌ను తీసుకుని వెళ్లి హైదరాబాద్ నగరంలోని రాహుల్ అనే వ్యక్తికి అందజేస్తే 10వేల రూపాయల నగదు ఇస్తామని శివ వారికి చెప్పడంతో దానిని తీసుకుని ఎల్బీనగర్‌లో ఉన్న నర్సింగ్ దుకాణం వద్దకు వచ్చారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3.319గ్రాముల హాశిష్ ఆయిల్, 3సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పచ్చదనానికి చిరునామా చిత్రా లేవుట్



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితమ్మ సహకారంతో ఎంతో అభివృద్ధి
- కాలనీవాసుల శ్రమదానానికి స్పందించి నిధులు మంజూరు చేసిన జీహెచ్ఎంసీ
- సీనియర్ సిటిజన్లు, మహిళల రాకపోకలకు ఉచితంగా బ్యాటరీ వాహనాలు

పచ్చదనం, ప్రగతి పథకానికి చిరునామా చిత్రా లేవుట్ అంటే అతిశయోక్తికాదు. విజయవాడ హైదరాబాద్ ప్రధాన రహదారి పై చిత్రా లేవుట్ కాలనీ దర్శనం ఇస్తుంది. ఒక వైపు రంగారెడ్డి కోర్టుల భవన సముదాయం మరోవైపు ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ మధ్యలో చిత్రా లేవుట్ కాలనీ ఉంటుంది. గేటెడ్ కమ్యూనిటీ కానప్పటికీ సహజసిద్ధంగా కాలనీ చుట్టూ గేటెడ్ ఏర్పడటంతో కాలనీవాసులకు భద్రత భరోసా ఉంటుంది. రాజకీయాలకు అతీతంగా చిత్రా లేవుట్ సంక్షేమ సంఘం తీసుకుంటున్న చర్యలు వలన కాలనీవాసులు ఆహ్లాదకరమైన వాతావరణంలో నివసిస్తున్నారు.



నవతెలంగాణ- దిల్‌సుఖ్‌నగర్

2007లో ప్రారంభమైన చిత్రా లేవుట్ దశల వారీగా కాలనీ అభివృద్ధి చెందుతూ ఇతర కాలనీలకు ఆదర్శవంతంగా నిలబడింది. కాలనీ ఏర్పాటుకు ముందు కాలనీ మధ్యలో ఒక పాతబావి ఉన్న కారణంగా కాలనీవాసులకు చాలా ప్రమాదకరంగా మారింది. అంతే కాకుండా స్థానికేతరులు కొందరు వ్యక్తిగత కారణాలతో పాత బావిలో దూకి ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారు. దీంతో నూతనంగా ఏర్పడిన చిత్రా లేవుట్ కాలనీ వాసులకు ఈ పాతబావి ఆత్మహత్యలు తీవ్ర భయాందోళనలకు గురి చేసేది. 2009లో మహేశ్వరం ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా వచ్చిన సబితా ఇంద్రారెడ్డి దృష్టికి కాలనీవాసులు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి పాత బావిని పూడ్చడానికి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. దీంతో పాడుబడిన పాత బావికి శాశ్వత పరిష్కారం దొరికిందని చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు తెలిపారు.



మౌలిక సదుపాయాలు.. తాగునీటి సరఫరా, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్క్ అభివృద్ధి తదితర అంశాలపై కాలనీ సంక్షేమ సంఘం కార్యారూపం దాల్చింది. చిత్రా లేవుట్ కాలనీలో 35 కాంప్లెక్స్‌లు 750 ఫ్లాట్స్, మూడు వేల మంది ప్రశాంతమైన వాతావరణంలో నివసిస్తున్నారు. ఉన్నత విద్యా వంతులు, అరవై శాతానికి పైగా ఎన్ ఆర్ఐలు, పదుల సంఖ్యలో డాక్టర్స్, జడ్జీలు, పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఉన్నారు. అభివృద్ధి క్రమంలో భాగంగా కాలనీలో 28 లక్షల రూపాయలతో సీనియర్ సిటిజెన్ భవన్ కూడా నిర్మించుకున్నారు. అదే విధంగా 2013 లో 12 లక్షల రూపాయలతో మహిళా మండలి భవనాన్ని సైతం ఏర్పాటు చేసుకున్నారు. ఈ మహిళా మండలి భవనాన్ని ఎటువంటి కాంక్రీటు వాడకుండా థర్మకోల్ షీట్ ఇన్నోవేటివ్‌గా జీహెచ్ఎంసీ నిర్మించిందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు తెలిపారు. కాలనీ వాసుల సమిష్టి కృషితో సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతిలో అందమైన పార్క్ ను ఏర్పాటు చేసుకున్నామని ఆయన వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో సుమారు ఒక కోటి 20 లక్షల వ్యయంతో అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా పార్క్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని పెండ్యాల నగేష్ వివరించారు. కాలనీ వాసుల స్వచ్ఛ భారత్ ద్వారా నిర్వహించిన శ్రమ దానానికి జీహెచ్ఎంసీ కూడా స్పందించి పార్క్ అభివృద్ధి కోసం 14 లక్షల రూపాయలు మంజూరు చేసింది. సీనియర్ సిటిజన్ భవన్ నిర్మాణానికి అప్పటి కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి పది లక్షల రూపాయలు మంజూరు చేయించారు. 28 లక్షల రూపాయలతో సెంట్రల్ డివైడర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని పెండ్యాల నాగేశ్వరరావు తెలిపారు. అదే విధంగా పది లక్షల రూపాయలతో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. కాలనీ మెయిన్ రోడ్ వద్ద భారీ గేట్ ఆర్చ్ ఇద్దరు సెక్యూరిటీ గార్డులతో నిత్యం కాలనీ అసోసియేషన్ పర్యవేక్షణ చేస్తుంది. బహిరంగ మూత్ర విసర్జన, మద్యం సేవించడం వంటి కార్యాకలాపాలు వంద శాతం నిరోధించామని నాగేశ్వరరావు తెలిపారు. పోలీసుల సహకారంతో వంద శాతం కాలనీల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం నిషేధం కొనసాగుతుంది. సీనియర్ సిటిజన్లు, మహిళలు కాలనీ లోపలి నుంచి మెయిన్ రోడ్డుకు రావడానికి, పోవడానికి ఉచితంగా బ్యాటరీ వాహనాన్ని కాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటుచేసింది.


పెండ్యాల నాగేశ్వరరావు

సంక్షేమ సంఘం భవనాన్ని సొంత నిధులతో నిర్మించుకున్నారు. సంక్షేమ సంఘం భవన్ కు వచ్చే ఆర్థిక వనరుల ద్వారా కాలనీ సంక్షేమం తో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందితో పాటు పారిశుద్ధ్య సమస్య తీవ్రమైన సమయంలో తాత్కాలికంగా ఇద్దరిని నియమించి, నిత్యం పరిశుభ్రతను పాటిస్తున్నారు. కాలనీలో పెరిగిన ప్రతి చెట్టును కాలనీ వాసులు స్వచ్ఛందంగా నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగాయి. ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కాలనీ వాసులకు, కాలనీ సంక్షేమ సంఘం వైద్య సేవలు అందిస్తుంది. యశోద, అపోలో, ఓమెగా వంటి హాస్పిటల్స్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి పండుగ పర్వదినం సందర్భంగా పిల్లల్లో సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక భోధన, దైవ, దేశభక్తి, పెద్దలను గౌరవించే సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుంటారు.



ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల్లో 15 వరకు అడ్మిషన్లు

నవతెలంగాణ-హయత్‌నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో చేరడానికి చివరి తేదీ ఈ నెల 15 అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్, ప్రిన్సిపాల్(FAC) డాక్టర్. Ch.ప్రసాద్, సహాయ కేంద్రం కో - ఆర్డినేటర్ డాక్టర్. ఎస్. నర్సయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను website: www.braouonline.inలో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాస్ అయిన వారు, పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2024 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియాలలో చదవవచ్చునని పేర్కొన్నారు. హయత్‌నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా 15 నవంబర్ 2024 వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929771 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ నందు దాదాపు 36 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అనంతరం డిఫెన్స్ కాలనీ నందు నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, సదానంద్ రెడ్డి, కాలనీవాసులు జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణరెడ్డి, రాము, బాలరాజు, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త ఐవీఎఫ్ కార్యవర్గ సభ్యులకు సూచించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం హైదరాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా వాడ కట్టి శ్రీకాంత్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా తోట శివకుమార్, కోశాధికారిగా రావి కంటి శ్యాం కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం నాగోలులోని తన క్యాంపు కార్యాలయంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస గుప్త మాట్లాడుతూ అన్ని కులాల మాదిరిగా ఆర్యవైశ్య కులంలో కూడా నిరుపేద వాళ్ళు ఉన్నారని, అటువంటి వారిని గుర్తించి వారికి తోచిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం నియామకం అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశా ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పబ్బ చంద్రశేఖర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, సికింద్రాబాద్ జోన్ కోశాధికారి గుండా శ్రీనివాస్, ముషీరాబాద్ లీగల్ అడ్వైజర్ క్రాంతి కుమార్, రాజు బాయ్ విజయ్ అఖిల్ గుప్త, శ్రీధర్ గుప్త మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో మోసం చేస్తే... నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఫోర్త్ సిటీ భూ బాధితులకు న్యాయపరమైన నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫోర్త్ సిటీ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అగర్మియ గూడ, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర నుండి ఫోర్త్ సిటీ వరకు 300 ఫీట్ల రోడ్డు కోసం వారి భూములను ప్రభుత్వం తీసుకుంటుందని.. దాని విలువ ఎకరాకు రూ.5 నుండి రూ.6 కోట్ల వరకు పలుకుతుందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ.19 లక్షలు మాత్రమే చెల్లిస్తామని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వారు అడిగిన విధంగా పరిహారం చెల్లించాకే తదుపరి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్‌కు మేయర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



జాతీయ బయోడైవర్సిటీ చైర్మన్ అచలెందర్ రెడ్డి బుధవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మేయర్‌ను ఈ నెల 29, 30 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంచడంలో యూబీడీ విభాగం విశేష కృషి చేసిందన్నారు. పచ్చదనంలో అంతర్జాతీయ గ్రీన్ సిటీ అవార్డు హైదరాబాద్‌కు వచ్చిందని, అంతే కాకుండా అటవీ విస్తీర్ణం పెరిగినట్టు చైర్మన్‌కు మేయర్ వివరించారు. పచ్చదనం పెంచడంలో జీహెచ్ఎంసీ విశేష కృషి చేసి అనుకూలమైన ఫలితాలు సాధించినందుకు అచలెందర్ రెడ్డి అభినందించారు ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ యూబీడీ సుభద్ర దేవి, డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాన్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను ప్రోత్సహిస్తే ప్రజల మద్దతును కోల్పోతాం : ఐఎంఏ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాన్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను వైద్య చికిత్సల పట్ల ప్రోత్సహిస్తూ వారి ద్వారా లబ్ది పొందాలనుకుని ప్రయత్నిస్తే భవిష్యత్‌లో డాక్టర్లు ప్రజల మద్దతును కోల్పోయే ప్రమాదం ఉందనీ, ఐఎంఏ కూడా ఇలాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకునేలా చేస్తుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు దువ్వూరు ద్వారకానాథరెడ్డి, కార్యదర్శి డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఓ దినపత్రికలో ఓ ప్రయివేటు ఆస్పత్రి నాన్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను విదేశాలకు విందు కోసం తీసుకెళ్ళి, జల్సాలను అనుభవిస్తున్నారంటూ ప్రచురితమైన వార్త పట్ల ఐఎంఏ రాష్ట్ర శాఖ స్పందించింది. నాన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కేవలం పల్లెల్లో ఏదైనా జరిగినపుడు ప్రజలకు ఫస్ట్ ఎయిడ్ చేయడానికి మాత్రమే పరిమితమనీ, కనీసం ఇంజక్షన్లు కూడా వేయడానికి వీల్లేదనీ, అలాంటిది, గ్రామాల్లో వారిని ప్రజలకు వైద్యం చేసేలా ప్రోత్సహిస్తూ, పేషంట్ల రెఫరల్స్ కోసం, వారిని తమ వైపు తిప్పుకోవడానికి విదేశాలకు తీసుకెళ్ళి విందు భోజనాలు ఏర్పాటు చేస్తే మెడికల్ కమ్యూనిటీ మొత్తాన్ని ప్రజలు ద్వేషించే అవకాశం ఉందన్నారు.

కల్తీల నియంత్రణకు
నిరంతరం తనిఖీలు నిర్వహించాలి



- నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు నిరంతరం పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులతో మేయర్ నగరంలో ఆహార భద్రత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన విధానాలపై సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ, అనుబంధ శాఖల అధికారులు మరింత సమర్థవంతంగా, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ వెండర్స్ విక్రయించే తినుబండారాలలో కల్తీ లేకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఏఎం అండ్ హెచ్.ఓ లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నగరంలోని అన్ని ప్రదేశాల్లో ఆహార పదార్థాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, తనిఖీల సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఫుట్ పాత్ లపై తినుబండారాల స్టాళ్లను ప్రత్యేకంగా తనిఖీలు చేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రతి షాప్ నుండి ఆహార నమూనాలు సేకరించి విశ్లేషణ చేసి నివేదిక అందించాలని సూచించారు. కల్తీ ఆహారాన్ని నివారించేందుకు ప్రత్యేక నిఘా కొనసాగాలన్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ ఆహార నియంత్రణకు వైద్య, వెటర్నరీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆహార పదార్థాల విక్రయదారులందరికీ ట్రేడ్ లైసెన్స్ ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారందరు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఆహార భద్రతలో పాటించాల్సిన ముఖ్య అంశాలపై దృష్టి సారించాలని, చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దన్నారు. ప్రజలకు సురక్షితమైన ఆహార ఉత్పత్తులను, కల్తీ లేని ఆహార పదార్థాలు అందించడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పంకజ, సీ.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డా.అబ్దుల్ వకీల్, ఫుడ్ సేఫ్టీ అధికారి మూర్తి రాజ్, ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ ఆకస్మిక తనిఖీలు

- మాంసం నిల్వలపై ఆగ్రహం



నగరంలోని పలు హోటల్స్‌లో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం లక్డీకాపూల్‌లోని మొఘల్ రెస్టారెంట్, మాసబ్ ట్యాంక్‌లోని డైన్ హిల్ హోటల్‌ను ఆహార భద్రత అధికారులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్‌లో ఆహార పదార్థాలు, ఇతర మసాలాలను పరిశీలించారు. కిచెన్ అపరిశుభ్రంగా ఉండటంపై , ప్రమాణాలు పాటించకుండా మాంసం నిల్వ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హోటళ్ల కిచెన్‌లో పరిశుభ్రత పాటించడం లేదని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హోటల్ యజమానులు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని కోరారు. తనిఖీల్లో వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. తరచుగా తనిఖీలు కొనసాగించి, పరిశుభ్రత పాటించని హోటళ్లను మూసివేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న హోటళ్లపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాంసాహార పదార్థాల కొనుగోలు రసీదులను వెటర్నరీ అధికారులు పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలావుండగా నిల్వ చేసిన మాంసం నమూనాలపై ఆహార భద్రతా అధికారులు సేకరించారు. నివేదిక వచ్చిన తర్వాత చట్టపరమై చర్యలు తీసుకుంటామని మేయర్ హెచ్చరించారు.



కార్మిక శాఖలో ఆన్‌లైన్ సేవలను పునరుద్ధరించాలి

- టీజీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు
- టి.అంజయ్య కార్మిక సంక్షేమ భవన్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ కార్మిక శాఖలో రెండు నెలలుగా నిలిచిపోయిన ఆన్‌లైన్ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని భవన నిర్మాణ, కార్మిక సంఘం(సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం టి.అంజయ్య కార్మిక సంక్షేమ భవన్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామ్ మోహన్ మాట్లాడుతూ తెలంగాణలో కార్మిక శాఖ ద్వారా తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు రెండు నెలలుగా నిలిపివేయడంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే ఆన్‌లైన్ సేవలను పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేసి.. న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎ.రాజు, కార్యదర్శి డీఎల్ మోహన్, సభ్యులు వి.బాలు, కె.రాము, ఈ. రవీందర్, బి. సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కాళోజీ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసు ప్రాంగణంలో ప్రముఖ తెలంగాణ కవి కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి ప్రగతి నగర్ కార్పొరేటర్ వెంకట్రామయ్య, సామాజిక ఉద్యమ నేత ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సృజన, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడినటువంటి గొప్ప యోధుడు కాళోజి నారాయణరావు అని చెప్పారు. ఎటువంటి విపక్షలైన ఎదిరించి పోరాడే గొప్ప నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆయన గొప్ప రచయిత. ఎన్నో గొప్ప గొప్ప రచనలు చేశారని అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నది అని గుర్తు చేశారు. "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది"అని గొప్పగా దేశభక్తిని ప్రకటించారన్నారు. ప్రముఖ రచయిత తెలుగు పండిటైన లక్ష్మయ్య మాట్లాడుతూ సాహిత్యం పట్ల ఆయనకు ఎనలేని నిబద్ధత కలిగి ఉన్నారని అన్నారు. ప్రముఖ రచయిత జయప్రకాష్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు నా గొడవ అనే స్వీయ చరిత్రను రాసి వాసికి ఎక్కారని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డును కూడా ఇచ్చిందన్నారు వారికి నివాళిగా సబికులందరూ పూలనువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఉన్నికృష్ణ, ఎస్ శ్రీనివాస్, జి శ్రీనివాసులు, సబిత, ఆండాలి, వెంకటేశ్వరరావు, రాజశేఖర్, వెంకట్రామయ్య, లక్ష్మయ్య, సోమయాచారి, సంతోష్, దుర్గా చారి, జయ ప్రకాష్, జెన్నీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌అండ్‌టీ మెట్రోకు రెండు పురస్కారాలు

- హర్షం వ్యక్తం చేసిన ఆ సంస్థ సీఎండీ కేవీబీరెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో ప్రయాణీకులకు అత్యుత్తమ సేవలందించేందుకు కృషి చేస్తామని ఎల్అండ్ మెట్రో రైలు సీఎండీ కేవీబీరెడ్డి తెలిపారు. పబ్లిక్ రిలేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌సీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ గ్లోబల్ కమ్యూనికేషన్స్‌లో ఉత్తమ ఇంటర్నల్ కమ్యూనికేషన్స్ క్యాంపెయిన్, ఉత్తమ సోషల్ మీడియా క్యాంపెయిన్ విభాగంలో ఎల్అండ్‌టీ మెట్రో సంస్థకు రెండు పురస్కారాలు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ సంస్థను ప్రభావవంతంగా తీర్చిదిద్దడంలో ఉన్న చిత్త శుద్ధికి ఈ అవార్డులు నిదర్శనమని ఆ సంస్థ చీఫ్ స్ట్రాటెజీ ఆఫీసర్ మురళివరదరాజన్ చెప్పారు. ఢిల్లీలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో మెట్రో అధికారులు ఈ అవార్డులను అందుకున్నట్టు తెలిపారు.



పదో తరగతి విద్యార్థులకు సగౌర సొసైటీ ఆర్థిక చేయూత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సగౌరా చారిటబుల్ సొసైటీ చేయూతనిచ్చింది. సగౌరా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం జీహెచ్ఎస్ మలక్‌పేట్ పాఠశాలలో ఆ సొసైటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, జి.పి.రావు రిటైర్డ్ ఐఏఎస్ సైదాబాద్ మండలం, ఆ చుట్టుపక్కల మండలాల్లోని 16 పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి 760 మంది విద్యార్థులకు సంబంధించిన టెన్త్ పరీక్ష ఫీజు రూ.90వేలు చెల్లించారు. ఈ సందర్భంగా జి.పి. రావు మాట్లాడుతూ పిల్లల చక్కగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలోనికి రావాలని కోరారు. సైదాబాద్ మండలం డిప్యూటి ఈవో టి.రాధాకృష్ణ మాట్లాడుతూ సగౌర చారిటబుల్ సొసైటీ వారు ప్రభుత్వ పాఠశాలలకు చేసే సహాయ సహకారాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మందడి వెంకట్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, సైదాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంజనేశ్వర్ రావు, కె.వెంకటరెడ్డి జీహెచ్ఎస్ మలక్‌పేట్ ఇన్‌చార్జి హెచ్ఎం నిర్మల, వివిధ పాఠశాలల ఇంచార్జ్ హెచ్ఎంలు పాల్గొన్నారు.





ఆటో డ్రైవర్‌లకు అవగాహన

నవతెలంగాణ-బాలానగర్

ట్రాఫిక్ ఉన్నతాధికారుల సూచనల మేరకు 8 మంది ఏఆర్ ఫోర్స్‌తో పాటు మొత్తం 3 బృందాలను ఏర్పాటుచేసి బాలానగర్‌లో రాజు కాలనీ దుర్గమ్మ టెంపుల్,శోభన బస్ స్టాప్, నర్సాపూర్ క్రాస్ రోడ్డులలో ఆటో డ్రైవర్లకు ఇటీవల జరిగిన ప్రమదలగురించి వివరించారు. అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ జి.హనుమత్ రావు, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను బాబు, బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహరాజు,ట్రాఫిక్ ఎస్ఐ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ -శామీర్‌పేట



శామీర్ పేట మండలం బొమ్మరాసిపేట ఉపకేంద్రం పరిధిలోని 11కె వి బొమ్మరాసిపేట ఫీడర్ మరమ్మతుల కారణంగా బొమ్మరాసిపేట , ఎస్సీ కాలనీ, బాబాగుడా , క్రషర్ రోడ్డు, జగ్గంగుడా రోడ్డు, పెట్రోల్ పంపు రోడ్డు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు తిరిగి 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ రాఘవేందర్ రావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

దస్తావేజు పోయినది

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి మొగల్ నసీమ సికందర్ భర్త: మొగల్ సికందర్ బేగ్,నివాసం:ఇం.నెం.12-2-569,సోహిని ఎన్క్లేవ్, గుడిమల్కాపూర్, మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్ గారు తేది:28.10.2024 న తన నివాసం నుండి అసిఫ్‌నగర్ ఆటోలో వస్తుండగా ఆమెకు చెందిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం. 3983/2007 (గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడినది) గల బ్యాగ్ పడిపోయినది. ఎవరికైన దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్‌లో ఇవ్వవలసినదిగా కోరుతున్నాము. వారికి తగు పారితోషికము ఇవ్వబడును.

జి. పెంటారెడ్డి
న్యాయవాది,మిర్యాలగూడ.
నల్లగొండ జిల్లా.
సెల్: 9866566516.

తేది:12.11.2024
స్థలం: మిర్యాలగూడ.

IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
E.P. No. 2770 OF 2023
IN
MV.OP. NO. 1684 OF 2013

Between:
Vorem Vijaya Laksmi & others ...DHRs
AND
R. Vijayalaxmi Sri & another ...JDRs

To,
Bharti AXA General Insurance Co. Ltd., rep. by its Manager, Office Thirumala Towers, Judges Colony, Malakpet, Hyderabad.
Now merged with ICICI Lombard General Insurance Co. Ltd. Office at 2nd Floor, Lumbini Jewel Malls, Road No.2, Venkateshwara Nagar, Banjara Hills, Hyderabad.
(Respondent No.2)

Whereas the DHRs herein have filed EP for seeking compensation against the JDRs. You are hereby summoned to appear in the court of Hon'ble MACT-cum-X Addl. Chief Judge, City Civil Court at Hyderabad, in person or through an Advocate duly instructed, on 06-12-2024 at 10:30 a.m., failing which the matter will be heard as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
THIRUPATHAMMA
Y.S. ARCHANA
Advocates
11-5-410/2/5,St. No.10, Sri Venkateshwara Colony, Saroornagar, Hyderabad, T.S.

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF IV ADDITIONAL DISTRICT JUDGE: R.R.DISTRICT AT L.B. NAGAR
O.S.No.321 OF 2024

BETWEEN
Smt. Priyanka Baheti ....Plaintiff
AND
M/s. P.G. Developers ....Defendants

To
M/s. P.G. Developers, Rep. by its Proprietor, Mr. Pallapu Govardhan S/o. P. Ramulu, 41 years, Occ: Business, R/o. Manikonda, Hyderabad, have Their office at Plot No.B32, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 033 and also at Flat No.605, Sukara County, Manikonda, R.R. District-500 089.

Whereas plaintiff has instituted a suit for claim of damages and for Perpetual Injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the **27th day of November 2024** at 10-30 a.m.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

//BY ORDER OF COURT//
M/S DMA Advocates
DAMODAR MUNDRA,
DINESH K GILDA
G VENKATESH,
B.KRISHNA SHARMA
SHREYA MUNDRA,
DIVYA MUNDRA
Advocates
102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar, Hyderabad.
Ph no.9848046501

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE AT SANGAREDDY
O.S.NO. 130 OF 2021

Between:
Goundla Vittal & others. ... Plaintiffs
AND
Smt. Ankenagari Gyanamma & another ... Defendants.

To
M/s. SPS Infra, rep. by its Managing Partner, Sri Y. Rama Murthy S/o. Phakeerappa, Aged about 48 years, Occ: Business, R/o. H.No.33/B, PS Nagar, Vijaynagar Colony, Masabtank, Hyderabad. (D-2)

NOTICE

Whereas the Plaintiffs filed that the above suit against you and another. The case is posted on 29-11-2024 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
K. KRISHNA RAO,
CH. RAJ KUMAR,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE AT SANGAREDDY
I.A.NO. 110 OF 2021
IN
O.S.NO. 130 OF 2021

Between:
Goundla Vittal & others. ...Petitioners / Plaintiffs
AND
Smt. Ankenagari Gyanamma & another ...Respondents / Defendants.

To
M/s. SPS Infra, rep. by its Managing Partner, Sri Y. Rama Murthy S/o. Phakeerappa, Aged about 48 years, Occ: Business, R/o. H.No.33/B, PS Nagar, Vijaynagar Colony, Masabtank, Hyderabad. (R/ D-2)

NOTICE

Whereas the Plaintiff filed that the above petition U/Order-XXXIX Rule-1 & 2 of CPC, against you and others. The case is posted on 29-11-2024 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said dateand time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT//
K. KRISHNA RAO,
CH. RAJ KUMAR,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE SR. CIVIL JUDGE :: JANGAON DISTRICT. AT :: JANGAON
I.A. NO. 507 OF 2024
IN
O.S. No 42 OF 2019

Between:
Smt. M. Laxmi ...Petitioner/Plaintiff
AND
S. Yadaiah ...Respondents/Defendants
And others

To,
R2- Kari Nataraja Kumar, S/o. Late. Rama Krishna Rao, Aged about: 58 years, Occ: Employee, R/o. Plot no. 73/LIG, Road No. 2, KPHB Colony, Kukatpally, Hyderabad-500085.

Whereas the Plaintiff filed the above suit against you and others for Specific Performance. In the above suit I.A. filed against respondents from not to entertaining any application or document for registration or mutation with respect to the petition schedule property, The above I.A. is posted to **25-11-2024**. You are hereby Notice/summoned to appear either in person or through you pleader with your defense if any at **10-30 A.M.** on the above said date before the Hon'ble Court, failing which the I.A/suit will be heard and determined ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **A.VISHWANATHA**
ADVOCATE
Office:30-268/132, Shop No.5, Brundavan Residency , Santhoshima Nagar, Old Safilguda, Malkajgiri, Secunderabad- 56. Cell: 9885201643.

IN THE COURT OF THE HON'BLE SR. CIVIL JUDGE :: JANGAON DISTRICT. AT :: JANGAON
I.A. NO. 506 OF 2024
IN
O.S. No 42 OF 2019

Between:
Smt. M. Laxmi ...Petitioner/Plaintiff
AND
S. Yadaiah ...Respondents/Defendants
And others

To,
R2- Kari Nataraja Kumar, S/o. Late. Rama Krishna Rao, Aged about: 58 years, Occ: Employee, R/o. Plot no. 73/LIG, Road No. 2, KPHB Colony, Kukatpally, Hyderabad-500085.

Whereas the Plaintiff filed the above suit against you and others for Specific Performance. In the above suit I.A. filed for Implead the Respondent no. 2&3, The above I.A. is posted to **25-11-2024**. You are hereby Notice/summoned to appear either in person or through you pleader with your defense if any **at 10-30 A.M.** on the above said date before the Hon'ble Court, failing which the I.A./suit will be heard and determined ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **A.VISHWANATHA**
ADVOCATE
Office:30-268/132, Shop No.5, Brundavan Residency , Santhoshima Nagar, Old Safilguda, Malkajgiri, Secunderabad- 56. Cell: 9885201643

FORM NO.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE FIRST ADDL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S.NO.410 OF 2023

BETWEEN:
Kumari Reddy Sai Pooja and other ...Plaintiffs
AND
Smt. Reddy Sarojini and others ...Defendants

To,
D-7 Sri.Reddy Gnaneshwar, S/o. Late R.Jaganadham, aged about 45 yrs, Occ: Business, resident of # 12-2-563/27, Gudimalkapur, Mehdipatnam, Hyd-500 028.

Whereas the Plaintiff has instituted said Suit for Partition against you and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the Suit or who shall be accompanied by some person able to answer all such questions on 02/12/2024 at 10-30 O'clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summon a Written Statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence. Take notice that in default of your appearance and to file your written statement within 30 days the Suit will be heard and determined in your absence.

//By order of the Court//
PUNNA RAVI,
ADVOCATE &ASSOCIATES
H.No.11-9-101, Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad-102.
Cell: 9959910949, 9030010949.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE AT: SANGAREDDY
A.S.No.4 of 2016.

Between:
N.Koteshwar Rao & Others Represented by their SPA Holder S.Penchalaiah. ...Appellants.
And
R.Shanker Goud & Another. ...Respondents.

To,
1)Smt.Jhansi, W/o.Muralidhar Goud, D/o.R.Shankar Goud, aged about 39yrs, Occ: House wife, R/o.H.No.19-1-11005, Bahadurpura, Hyderabad.
2)Smt.P.Veena, W/o.P. Venkatesh Goud, D/o.R.Shankar Goud, aged about 38 years, Occ: House Hold, R/o. Flat No. 204, 2nd Floor, Mamata Estate, Allwyn Colony, Allwyn Cross Road, Miyapur, Serilingampally (M), R.R.Dist.
...Respondents No.4 & 5.

Take Notice that the above Appellants herein above have filed the Appeal Suit No.4 of 2016, pending on the file of the Hon'ble II Additional District Judge at Sangareddy, aggrieved by the Judgment and Decree passed in O.S.No.28 of 2008, passed by the Learned Principal Junior Civil Judge at Sangareddy.
The above case is posted on 22-11-2024 for appearance of you both respondents No.4 & 5.
Therefore, you both are hereby directed to appear in person or through counsel on 22/11/2024 at 10:30 a.m. before the Hon'ble II Additional District Judge, at Sangareddy or the else the case shall be decided on merits and evidence placed on record.

//By Court Order//
MD.ABDUL RUB.
Advocate.District Court at Sangareddy.
H.No.3171, MIG, Phase-II, BHEL, Ramachandrapuram, Hyderabad-502032.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE AT VIKARABAD,
A.S.NO. 4 OF 2021

Between:
K.Ram Reddy ....Appellant
AND
Smt. Sumathi @ Suvarna & others Respondents

1.K.Rukma Reddy S/o Buchi Reddy, Aged: 50 yrs, Occ: Vise President R/o: Plot No. G1 Sri Sai Apartments Block-B Street No.8 Near Sai Grammar School Habsiguda, Hyderabad
2. N.Laxmi Bai W/o Jaya Shanker, Aged about: 44 yrs, Occ: House hold, R/o. 12-1-645/1, Asif Nagar. Hyderabad.
3. K.Karthik Reddy S/o late Shekar Reddy, Aged about: 14yrs, Occ: Student
4.K. Nikkitha Reddy S/o late Shekar Reddy, Aged about: 12 yrs, Occ: Student
5.K. Deepak Reddy S/o late Shekar Reddy, Aged about: 10 yrs, Occ: Student
6. Smt. K. Vasantha W/o late Shekar Reddy, Aged about: 37 yrs, Occ: house hold
All are R/o.H.No.4-1-224. New Ganj station Road Opp: Navatha Transport Vikiarabad Municipality and District
Respondents No.5,15 to 19

Please take notice that A.S No. 4 of 2021 on the file of above said court is posted on 25-11-2024 at 10.30 A.M for your appearance before the Hon'ble Court.
Hence this notice

//BY ORDER OF THE COURT//
P. KAMAL REDDY
ADVOCATE
H.No.4-2-1137
FIRE STATION ROAD, VIKARABAD Town & Dist
Cell No.9959594311

IN THE COURT OF THE HON'BLE FIRST ADDL. SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT, AT:L.B.NAGAR.
I.A.NO.568 OF 2023
IN
O.S.NO.410 OF 2023

BETWEEN:
Kumari Reddy Sai Pooja and other ...Petitioners/Plaintiffs
AND
Smt.Reddy Sarojini and others ...Respondents/Defendants

To,
R-7 Sri.Reddy Gnaneshwar, S/o. Late R.Jaganadham, aged about 45 yrs, Occ: Business, resident of # 12-2-563/27, Gudimalkapur, Mehdipatnam, Hyd-500 028.

WHEREAS the above-named Petitioner/Plaintiff has made an application to this Court Petition under order 39 rule 1 and 2 of CPC read with section 151 of CPC for the grant of ad-interim injunction against you.
You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on 02/12/2024 at 10-30 AM to show cause against the Application, failing which the said Application will be heard and determined.

//By order of the Court//
PUNNA RAVI,
ADVOCATE & ASSOCIATES
H.No.11-9-101, Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad-102.
Cell: 9959910949, 9030010949.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : MAHABUBABAD
I.A. NO. 25/2023
I.A. NO. 26/2023
O.S. NO. 13/2022

Between :
Kadige Narsing ...Petitioner/ Plaintiff
AND
Boppidi Devi Reddy & 5 Others ...Respondents/Defendants

7. Boppidi Prameela, W/o Devi Reddy, Age 57 years, Occu: House wife, R/o. Seethanagaram village of Gudur Mandal in Mahabubabad District.
8. Boppidi Satheesh Reddy, S/o Devi Reddy, Age 38 years, Occu: Business, R/o. Seethanagaram village of Gudur Mandal in Mahabubabad District.
9. Vancha Swathi, W/o. Vancha Sathyvardhan Reddy, D/o Devi Reddy, Age 35 years, Occu: House-wife, R/o. H.No.4-82, BK Enclave, Miyapur, Hyderabad.
10. Bommarathi Venkatamma,W/o Veerasomulu,Age70 years, Occu: House-wife, R/o. Kommulavancha (v), Narsimhulapet Mandal, Mahabubabad District.
11.Bommarathi Raju, S/o Veerasomulu, Age 40 years, Occu; Business, R/o. Kommulavancha (v), Narsimhulapet Mandal, Mahabubabad District.
12.Bommarathi Swaroopa, D/o Veerasomulu, Age 50 years, Occu: House wife, R/o. Kommulavancha (v), Narsimhulapet Mandal, Mahabubabad District.
13.Bommarathi Rajitha, D/o Veerasomulu, Age 46 years, Occu: House wife, R/o.Alankanipet (v) of Nekkonda Mandal in Warangal District.
14. Rakam Renuka, W/o. Rakam Mallesham, D/o Veerasomulu, Age 43 years, Occu: House-wife, R/o. H.No.5-12-60/1, Hanuman Nagar, Hanamkonda.
Proposed R9/D9 is R/o. H.No.4-82, BK Enclave, Miyapur, Hyderabad.

NOTICE

The Petitioner/ Plaintiff filed above I.A. No. 25/2024 and another I.A.No.26/2024 in O.S. No. 13 of 2022 on the file of the Hon'ble Senior Civil Judge, at Mahabubabad. You the above Proposed Respondents / Defendants are informed to take Notice and Appear before the Hon'ble Court in persons or through your advocates on 29-11-2024 at 10:30 a.m. Otherwise the Hon'ble Court will pass orders against you.

// By the Order of the Court //
Sd/-
AITHA PRASAD
(Advocate for Petitioner / Plaintiff)
Warangal
Cell : 98493 21181

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

నేడు విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-పోచారం

11 కెవి నిర్వహణ డిటిఆర్ నిర్వహణ అండ్ చెట్లను కత్తిరింపు పనులు కారణంగా..11 కెవి జోడిమెట్ల ఫీడర్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు 33 బై 11 కెవి పోచారం ఎస్ఎస్ కవర్ చేయబడిన ప్రాంతాలు అన్న నగర్ డాక్టర్ కాలనీ జోడిమెట్ల ఎక్స్ రోడ్ అరుంధతి కాలనీ బుడ్డ కార్తికేయ కాకతీయ నగర్ స్వర్ణగిరి వైష్ణవి కాలనీ చౌదరిగుడా గ్రామం మధ్యాహ్నం 12 గంటల నుండి 1 వరకు 11 కెవి పోచారం గ్రామ ఫీడర్ నుండి 33/11 కేవీ పోచారం ఎస్ఎస్ కవర్ చేయబడిన ప్రాంతాలు పోచారం డాక్టర్ కాలనీ మొదలైన నేడు విద్యుత్ సరపర అంతరాయం ఉంటుందని ఏ ఈ వి ప్రదీప్ తెలిపారు.

డబ్బుల కోసం గొడవ.. ఇద్దరు యువకులకు గాయాలు

- పెట్రోల్ పోసుకొని బెదిరించే క్రమంలో మంటలంటుకొని గాయాలు

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

తన అవసరం కోసం డబ్బులు రెండు లక్షల అప్పు తీసుకొని.. ఇవ్వని క్రమంలో వసూలు చేయడానికి వెళ్ళిన వ్యక్తి పెట్రోలు పోసుకొని బెదిరించే క్రమంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం.. పటేల్ నగర్ బస్తీలో నివసించే శ్రీనివాస్ ఇంట్లో రాజు నాయక్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం రాజు నాయక్ తన కూతురు వివాహానికి శ్రీనివాస్ వద్ద ఆర్థిక సహాయం తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వని మనీ శ్రీనివాస్ కొద్ది రోజులుగా రాజు నాయక్‌ను అడుగుతుండగా.. మంగళవారం రోజు మరోసారి డబ్బుల విష యంలో శ్రీనివాస్ రాజు నాయక్ కుటుంబాల మధ్య గొడవ జరిగింది. శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం 11 గంటలకు రాజు నాయక్ ఇంటికి వెళ్ళాడు. డబ్బులు ఇస్తావా లేదా అని గట్టిగా అడిగాడు. తాను ఇప్పుడు లేవని అరకోర సమాధానం చెప్పడంతో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవాలా అంటూ బెదిరించాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ కొడుకు మనీష్, తండ్రి వెంట తెచ్చుకున్న పెట్రోల్ డబ్బా లాక్కొని తన ఒంటిపై పెట్రోల్ పోసు కున్నాడు. రాజు నాయక్ కుమారుడు శివ, పెట్రోల్ పోసుకున్న మనీష్‌ను నివారించే ప్రయత్నం చేయగా.. మనీష్ శివాలపై పెట్రోల్ పడింది. పక్కనే ఉన్న గులాబ్ జామ్ స్వీట్స్ తయారు చేసే షాప్ ఉండగా అక్కడ వెలుగుతున్న మంట వీరికి అంటుకుంది. మనీష్ కుమార్ ఇద్దరికీ మంట లు అంటుకొని తీవ్ర గాయాల పాలయ్యారు. గాయాల పాలైన వీరిని హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. చత్రినాక పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రాజకీయనాయకుల్లాగా హైడ్రా కమిషనర్ అబద్ధాలు మాట్లాడుతున్నారు..

- దావూద్ ఇబ్రాహీం లా వ్యవహరిస్తున్నారు
- బతుకమ్మకుంట పక్కా ప్రయివేటు ల్యాండ్
- నా స్థలంలోకి ప్రవేశించిన వారిపై అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాను
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి




నవతెలంగాణ-అంబర్‌పేట

హైడ్రా కమిషనర్ రాజకీయ నాయకుల్లాగా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని.. ఒక ఐపీఎస్ ఆఫీసర్లై ఉండి అబద్ధాలు మాట్లాడొచ్చా అని అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. అచ్చం దావూద్ ఇబ్రాహీం లాగా వ్యవహరిస్తున్నా రన్నారు. అంబర్‌పేట బతుకమ్మకుంట స్థల వివాదం పై బుధవారం ఆయన ఛే నెంబర్లోని కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బతుకమ్మకుంట స్థలం ప్రభుత్వానిది కాదని, ఆ స్థలం తనదని చెప్పారు. ప్రయివేట్ స్థలంలోకి అక్రమంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులు, నాయకులు రావడాన్ని ఖండిచారు. వారిపై అంబర్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయివేటు వ్యక్తులతో నాకు కోర్టు కేసు నడుస్తున్నదని, ప్రభుత్వ అధికారులకు నా భూమిపై ఏమి సంబంధమని ప్రశ్నించారు. నన్ను హౌజ్ అరెస్టు చేసి నా భూమిలోకి ప్రవేశించడం క్రిమినల్ చర్య అని పేర్కొన్నారు. బతుకమ్మకుంట అసలు వాటర్ బాడీ కానేకాదు..ఇది పక్కా వేకెంట్ ల్యాండ్.. గతంలో అనేకసార్లు ఆధారాలతో కూడిన డాక్యు మెంట్లను హైడ్రా కమిషనర్కు అందజేయడం జరిగిందన్నారను. కాంగ్రెస్ నాయకుడు వి.హను మంతరావు ఒత్తిడి మేరకే ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఈ స్థలం పై హైకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ దురాఘాతం ఎందో అర్థమవుతుందని, పవర్ ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు.



బంజారాహిల్స్ డివిజన్ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 16 మందికి కళ్యాణ లక్ష్మిషాది ముబారక్ చెక్కులు రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
నవతెలంగాణ-బంజారా హిల్స్

'భయపెడుతున్న మధుమేహం'



నవతెలంగాణ-సిటీబ్యూరో

షుగర్ వ్యాధి భయపెడుతోందని డాక్టర్ సందీప్ దేవిరెడ్డి, కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ వారు తెలిపారు. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. మన దేశంలటో అధిక బరువు, ఊబకాయం, అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల మధుమేహానికి ఆజ్యం పోస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపుగా 77 మిలియన్ల మందికి మధుమేహం ఉందనీ, ముఖ్యంగా యువకుల్లో విపరీతంగా పెరుగుతోందనీ, ఇది ప్రధానంగా గడిచిన 1 లేదా 2 దశాబ్దాల్లో జీవనశైలి మార్పు కారణం అన్నారు. మధుమేహం ఉన్నవారిలో సాధారణ లక్షణాలు ఎక్కువగా మూత్రవిసర్జన, దాహం పెరగడం, ఆకలి ఉంటుందనీ, ఈ లక్షణాలు రక్తం లో గ్లూకోజ్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే సంభవిస్తాయనీ, మధుమేహం ఉన్న చాలా మంది రోగులకు ఎలాంటి లక్షణాలు ఉండవని తెలిపారు. మధుమేహం కుటుంబ చరిత్ర గల 30 ఏండ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు లేదా ఊబకాయం ఉన్నవారు వారి షుగర్ లెవల్స్ చెక్ చేసుకోవాలన్నారు. జీవనశైలి మార్పులు మధుమేహ నిర్వహణకు మూలస్తంభం అన్నారు. ఆహారం ఇన్సులిన్ తీసుకుని టైప్-2 మధుమేహం ఉన్న వారికి నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు వంటి సాధారణ ఆహార మార్పులు చేసుకోవాలని సూచించారు. కూరగాయలు, పండ్లు, చిక్కుళ్ళు, తణధా న్యాలు, పాల ఉత్పత్తుల నుంచి కార్బోహైడ్రేట్ తీసుకోవడం, ఫైబర్ అధి కంగా ఉండే, తక్కువ గ్లైసెమిక్ లోడ్ ఉన్న ఆహారాలకు ప్రాధాన్యతనిస్తుందనీ, ముఖ్యం గా చక్కెరలను కలిగి ఉన్న ఇతర వనరుల కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉండే ఆహారం గ్లూకోజ్ జీవక్రియను మెరుగుపరచడానికి, సివిడి ప్రమాదాన్ని తగ్గించడానికి పరిగణించబడుతుంది. పండ్లు, మొలకలు, గింజలు మొదలైన ఆరోగ్యకరమైన చిరుతిండి ఎంపిక చేసుకోవాలనీ, పోషకాహారం కానివి మితమైన మొత్తంలో తీసుకోవచ్చు అని తెలిపారు.

విశాల్ కంప్యూటెక్ రెండు కొత్త స్టోర్లు ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టెక్ రంగంలో విశేష సేవలందిస్తున్న విశాల్ కంప్యూటెక్ సికింద్రాబాద్‌లో రెండు సరికొత్త స్టోర్లను ప్రారంభించింది. వాటిలో ఒకటి సీటీసీలో.. మరొకటి ఎస్పీ రోడ్డులో ఏర్పాటు చేసింది. ఈ కొత్త స్టోర్లు విద్యార్థులు, గేమర్లు, టెక్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడతాయి. మన దేశంలో సాటిలేని రిటైల్ ఎక్స్ పీరియన్స్‌ను అందిస్తాయి. సాంకేతిక విభాగంలో వన్ స్టాప్ సొల్యూషన్‌గా నిలుస్తాయి. భారత్‌లో తొలి మైక్రాన్ ఎక్స్ క్లూజివ్ స్టోర్, తొలి ఎం.ఎస్.ఐ ఎక్స్ క్లూజివ్ కాంపోనెంట్ స్టోర్, తొలి అస్రాక్ ఎక్స్ క్లూజివ్ స్టోర్.. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలు విశాల్ కంప్యూటెక్ సొంతం..! ఈ కొత్త స్టోర్లలో లైవ్ డెమోలు, ఏఐ వర్క్ షాప్స్, ఫ్రీ గేమింగ్ స్పేస్, ఓపెనింగ్ డే డిస్కౌంట్స్, స్టూడెంట్ డిస్కౌంట్ పొందే వీలు కూడా ఉంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లలితా దేవి హిసారియా, వికాస్ హిసారియా, విశాల్ హిసారియా, బిజయ్ కేశన్, రమేశ్ బాబు పైలా (ఏఎండీ - నేషనల్ సేల్స్ హెడ్), ప్రకాశ్ నాయక్ (ఆర్ఎస్ఎం - అస్రాక్), హెచ్.పి, లెనోవో, డెల్, ఏసర్, ఆసుస్ తదితర సప్లయర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

గాడ్ ప్రిమియర్ లీగ్ సినిమాకు ముహూర్తం..



- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జూబ్లీహిల్స్‌లోని రామానాయుడు స్టూడియోలో సినిమా దర్శకుడు జిఎం నాయుడు నిర్మిస్తున్న అల్లుఆర్ట్స్ అకాడమీ - ప్రొడక్షన్ నెంబర్ 1, అల్లు లత ప్రెజెంట్స్ గాడ్ ప్రిమియర్ లీగ్ (జీపీఎల్) సినిమా ప్రారంభానికి విశిష్ట అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముహూర్తం షాట్‌కి కెమెరా స్విచ్ ఆన్ చేసి సినిమా యూనిట్‌కి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్, మండలి అనీల్, ఆడబాల షణ్ముఖ, పోలెబోయిన శ్రీనివాస్,గడ్డం వీర, సూర్య పులగం సుబ్బు, శ్రీను బాలాజీ, పాల్గొన్నారు.

8

నవతెలంగాణ

ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్

గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

'వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-చంపాపేట్

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఒనస్ రోబోటిక్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు అన్నారు. బుధవారం హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ పార్క్‌లో ఒనస్ రోబోటిక్ హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ సహకారం వైద్యుల నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ సుశీల్, సోనీ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి..మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ చలికాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్న వయసులోనే మధుమేహం



డాక్టర్ సందీప్ రెడ్డి

నవతెలంగాణ-హయత్ నగర్

చిన్న వయసులోనే మధుమేహం వచ్చేవారి సంఖ్య గత రెండు, మూడేండ్లలోనే దాదాపు రెట్టింపు అయ్యిందని కామినేని ఆస్పత్రి డయాబెటలాజిస్ట్ డాక్టర్ సందీప్ రెడ్డి అన్నారు. బుధవారం ఆస్పత్రిలో డయాబెటిక్ ప్యాకేజి ఆవిష్కరణ చేశారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉండాలని, గంటసేపు కూర్చుంటే ఒక సిగరెట్ కాల్చినంత నష్టం కలుగుతుందన్నారు. ప్రధానంగా జీవనశైలి సమస్యలు, ఒత్తిడి ఇందుకు కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో సుమారు 40-50 ఏండ్లు దాటిన తర్వాత వారిలోనే మధుమేహం కనిపించేది కానీ.. ఇప్పుడు 20, 30 ఏండ్లు ఉన్నవారికి ఈ సమస్య ఉంటోందన్నారు.

గుర్తించడం ఇలా..

సాధారణంగా మధుమేహం లక్షణాలు ఏమీ లేవని వదిలేయకూడదని సూచించారు. మన ఇంట్లో ఎవరికైనా మధుమేహం ఉన్నా, మనకు ఊబకాయం ఉన్నా, ఇప్పుడు 20 ఏండ్ల నుంచే ఎప్పటికప్పుడు మధుమేహ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ ప్రాండియల్, హెచ్‌బీఏ1సీ.. ఈ మూడు పరీక్షలూ చేయించుకోవాలని సూచించారు. ఆకలి ఎక్కువ కావడం, మూత్రవిసర్జనకు ఎక్కువగా వెళ్లాల్సి రావడం లాంటి లక్షణాలు..కానీ అవి బయటపడేసరికి మధుమేహం చాలా ఎక్కువగా ఉండి.. దాదాపుగా ఇన్సులిన్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుందన్నారు. మధుమేహం వల్ల శారీరకంగా, మానసికంగా, సమాజపరంగా కూడా చాలా రకాల సమస్యలు వస్తాయన్నారు. మధుమేహం ఎక్కువైనా, తక్కువైనా కూడా మెదడు పనితీరు దెబ్బతింటుందని వెల్లడించారు. మధుమేహం వచ్చినవారు ప్రోటీన్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఉదయం టిఫిన్‌లో కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఇడ్లీ, దోశ లాంటివి తరచు తినకుండా.. ముందుగా కూరగాయ ముక్కలు తినాలన్నారు. ఆ తర్వాత కార్బోహైడ్రేట్లు తక్కువ స్థాయిలో తీసుకోవాలన్నారు. అందులోనూ మిల్లెట్లు, బ్రౌన్ రైస్, బ్లాక్ రైస్ లాంటివి తింటే మంచిదని పేర్కొన్నారు.

డయాబెటిస్ రివర్స్ చేయడం...

కొద్దిమందికి డయాబెటిస్ రివర్స్ కూడా చేయొచ్చు. దానివల్ల ఇక భవిష్యత్‌లో వారికి మందులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రధానంగా తక్కువ వయసు ఉన్నవారు, ఊబకాయం ఉన్నవారు, సీ పెప్టైడ్ ఎక్కువ ఉన్నవారు, ఒకటి లేదా రెండు మందులు మాత్రమే వాడుతున్నవారు..ఇలాంటి వారికి డయాబెటిస్ రివర్స్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇన్సులిన్ వాడేవారికి రివర్స్ అయ్యే అవకాశం తక్కువ అని చెప్పారు. రివర్స్ అయిన తర్వాత కూడా ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం తప్పనిసరిగా పాటించాలని కోరారు. లేకపోతే మళ్లీ వచ్చేస్తుందని వెల్లడించారు. మొత్తం మధుమేహం ఉన్నవారిలో కేవలం 10-15 శాతం మందికే రివర్స్ అయ్యేందుకు అవకాశం ఉంటుంది తప్ప.. అందరికీ అది సాధ్యం కాదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు.

కామినేని ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు..

కామినేని ఆస్పత్రిలో మధుమేహ చికిత్సలకు కావాల్సిన సదుపాయాలన్నీ ఉన్నాయని తెలిపారు. ఎండోక్రినాలజిస్టులు, డయాబెటాలజిస్టులు, డైటీషియన్లు, ఫిజియోథెరపిస్టులు అందరూ ఉండడం వల్ల ఎవరికి కావల్సిన తరహాలో వారికి అన్నిరకాలుగా చికిత్సలు అందించడంతో పాటు.. ఆహారం తీసుకోవాల్సిన తీరు, వ్యాయామం ఎలా ఉండాలన్న విషయాలు చెబుతారని చెప్పారు. వ్యాయామం అంటే చాలామంది వాకింగ్ చేస్తే సరిపోతుందని అనుకుంటారు కానీ.. వయసును బట్టి అది ఉంటుందన్నారు.

ప్రత్యేక ప్యాకేజి ఆవిష్కరణ..

ఫ్యామిలీ మెడిసిన్ కన్సల్టెంట్స్ డాక్టర్ సుధీర్, డాక్టర్ జేసీన్‌లు మాట్లాడుతూ ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రిలో ప్రత్యేక ప్యాకేజి ఆవిష్కరించినట్టు పేర్కొన్నారు. 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇది అమలులో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఆర్‌బీఎస్, హెచ్‌బీఏ1సీ, లిపిడ్ ప్రొఫైల్, ఎత్తు, బరువు, రక్తపోటు, బీఎంఐ లాంటి పరీక్షలతో పాటు డయాబెటీషియన్, డైటీషియన్ల కన్సల్టేషన్ కూడా ఉంటుందని వివరించారు. ఈ పరీక్షలకు సాధారణంగా అయితే రూ.3850 అవుతుంది కానీ.. ప్యాకేజిలో భాగంగా ఇదంతా కేవలం రూ.500 మాత్రమే తీసుకుంటారని చెప్పారు. ఇది కేవలం నగదు చెల్లింపులకే వర్తిస్తుందని, ఇతర ఆఫర్లకు వర్తించదని తెలిపారు.



సమస్యలు పరిష్కరించేందుకు కృషి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ పాత గ్రామం, కోటర్స్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డితో కలిసి బధవారం మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నర్సింహా రాజు, నాయకులు ఎర్ర జైహింద్, టేకుల సుధాకర్ రెడ్డి, యాదయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మధు యాష్కీ గౌడ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - చంపాపేట్

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, ఎల్బీనగర్ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్‌ను చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు



మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత మధు యాష్కీ గౌడ్‌కు ఫోటోను అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారు సందీప్ కుమార్, సంతోష్, పల్లెల శ్రీనివాస్ రెడ్డి, జక్క సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సరూర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదర్‌గుల్‌లోని ఓ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని త్రిష(20).. బుధవారం మంద మల్లమ్మ చౌరస్తా వద్ద ఉదయం రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో త్రిష అక్కడికక్కడే మృతిచెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నవతెలంగాణ - చంపాపేట్

హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం గౌలిపురా డివిజన్ ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా మాజీ అధ్యక్షులు శ్రీరామ్ స్వరూప కోటయ్య కుమారుడు సాయినాథ్-నవ్య.. వివాహ వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ రోడ్డు ప్రధాన రహదారిపై ఉన్న ఏపీ ఆర్ గార్డెన్ పక్కన పద్మావతి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ వేడుకలకు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబ్ లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షులు అల్లాడి నాగభూషణం గుప్త, రెడ్డి శెట్టి చంద్రశేఖర రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లికార్జున గుప్త హాజరయ్యారు.

మహారాష్ట్ర బుల్డన జిల్లా చిల్కి నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మెన్ యూసుఫ్ ఖాద్రి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు..



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

కర్మన్‌ఘాట్‌లో కార్తీక పౌర్ణమి మహోత్సవం



నవతెలంగాణ చంపాపేట్

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ఆలయం. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరములాగానే ఈ సంవత్సరము కూడా "కార్తీక పౌర్ణమి మహోత్సవములు" అత్యంత వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. దేవస్థానమునకు రంగులు, సున్నాలు వేయించి విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణ చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మంచి నీటి వసతి, పారిశుధ్య నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతకు పోలీసు వారి సహకారంతో బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, ప్రత్యేక పూజలు చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఉ 6.30 నిల వరకు సింధూర అభిషేకము భక్తులకు మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తారు. భక్తులకు లడ్డూ, పులిహోర, వడ ప్రసాదాల కొరత లేకుండా తయారు చేసి అందుబాటులో ఉంచడం జరుగుచున్నది.

'సత్కారం చేయడం భారతీయ సంస్కారం'



నవతెలంగాణ-కల్చరల్

ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారిని సత్కరించటం భారతీయ సంస్కారం అని ఆంబాత్రయ క్షేత్ర ఆదిత్య పరాశ్రీ స్వామిజీ అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో శృతి లయ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో ఆదిత్య పరశ్రీ చే శాస్త్రీయ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తల్లి తండ్రులు గురువులు దైవ సమానులు నిత్యం వారిని స్మరిచటం సేవించటం వ్యక్తి ఎదుగుగలకి దోహద పడుతుంది అన్నారు. అనంతరం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కొలెటి దామోదర్, ఎల్ఐసీ అధికారి సుబ్రహ్మణ్యం కళ రఫీ ఆదర్శ ఫౌండేషన్ కుసుమ భోగ రాజు తదితరులు ఆదిత్య పరశ్రీ నీ సత్కరించి జ్ఞాన సంపూర్ణ ఆనంద బిరుదు తో సత్కరించారు. తొలుత సీల్ వెల్ కార్పొరేషన్ సినీ సుస్వరాలు 65 భాగంగా ప్రముఖ గాయని ఆమని గాయకులు సుభాష్ రాజన్ శ్రీనివాస్ గణపతి వెంకటేస్వర రావు అనుష సవిత రోహిణి తదితరులు విఖ్యాత గాయని పి సుశీల జన్మ దిన సందర్భంలో అవిడ పడిన సినీ గీతాలు మధురం గా గానం చేశారు

అధికారులపై దాడిలో బీఆర్ఎస్ హస్తం

- **బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటే**
- **కిచ్చెనగారి లక్ష్మారెడ్డి.**



నవతెలంగాణ-బడంగ్‌పేట్

వికారాబాద్ కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై దాడిలో బీఆర్ఎస్ నేతల హస్తం ఉందని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.బుదవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయామన్న భ్రమలో మతిభ్రమించి అధికారులు, కాంగ్రెస్ నాయకులపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్, బీజేపీ నాయకుల అరాచకాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాచరిక పాలన, దొరల గడీల పాలనను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బద్దలు కొట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి నిందితుడు 42 సార్లు ఫోన్ చేసినట్లు అధికారులు గుర్తించారని.. కాల్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


కళాశాలలో సుదర్శన హెూమం





నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బొయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని తిరుమల తిరుపతి దేవస్థానములచే నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల లో క్షీరాబ్ధి ద్వాదశిని మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము సుదర్శన హెూమం, తులసీ కళ్యాణ సహిత సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. కళాశాల అభివద్ధి. లోకకళ్యాణం కోసం ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే క్షీరాబ్ధి ద్వాదశికి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలసి సామూహికంగా పూజా కార్యక్రమం చేస్తున్నారు. వన సమారాధన నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



డాక్టరేటు ఇవ్వదగ్గ పరిశోధనాత్మక గ్రంథం"ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాట యోధులు"

- **పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు తంగెడ ఆచార్య కిషన్ రావు ఉద్ఘాటన.**

నవతెలంగాణ-సిటీబ్యూరో

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి " సాహితీ పురస్కారం " కోసం ఎంపిక అయినటువంటి సయ్యద్ నశీర్ అహమ్మద్ విరచిత " ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాట యోధులు " గ్రంథం డాక్టరేటు ఇవ్వడానికి అన్ని అర్హతలు కలిగివున్న చరిత్ర గ్రంథమని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు ఉద్ఘాటించారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ నాంపల్లిలోని విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీయార్ కళామందిరంలో జరిగిన 2022 నాటి " సాహితీ పురస్కారాల " ప్రధానోత్సవ సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన పురస్కారాలు పొందిన గ్రంథాల విశిష్టత గురించి వివరిస్తూ తన మనోగతాన్ని వెల్లడించారు. పదిహేను ఏండ్ల పాటు శ్రమించి 484 పుటలతో చరిత్రకారుడు, బహుగ్రంథ రచయిత, తెలుగు విశ్వవిద్యాలయం 'సాహితీ పురస్కారం' గ్రహీత సయ్యద్ నశీర్ అహమ్మద్ శ్రమించి రూపొందించిన పరిశోధనాత్మక గ్రంథం చాల విలువైన సమాచారం కలిగి ఉందని ఆచార్య కిషన్ రావు ప్రశంసించారు. తొలుత విశ్వవిద్యాలయం సహాయ సంచాలకులు రింగు రామమూర్తి సయ్యద్ నశీర్ అహమ్మద్ రచనల విశిష్టత గురించి సభికులకు వివరిస్తూ మాట్లాడారు. ఈ విషయమై రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ సుమారు 15 ఏండ్ల క్రితం ప్రముఖ సాహిత్య విశ్లేషకులు ' చేరా ' గా సుప్రసిద్ధులు డాక్టర్ చేకూరి రామారావు కూడా హైదరాబాద్ లో జరిగిన తన పుస్తకాల ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తూ ' తాను కనుక ఏదేని ఒక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు అయిఉంటే నశీర్ రాసి వెలువరించిన ప్రతి గ్రంథానికి డాక్టరేటు ప్రదానం చేసేవాడను ' అని తన అభిమతాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

మారేడ్‌పల్లిలో వర్ధమాన్ బ్యాంక్ శాఖ ప్రారంభం



నవతెలంగాణ-కంటోన్మెంట్

వర్ధమాన్ (మహిళా) కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వెస్ట్ మారేడ్‌పల్లి 11వ శాఖను ప్రారంభించింది పరోపకారి సురేంద్ర బనిత ఈ శాఖను ప్రారంభించారు. ఏటీఎంను పారిశ్రామికవేత్త ప్రదీప్ ఓస్వాల్ ప్రారంభించారు. సుభాష్ గోలేచా శ్రీమతి ఛాయా స్ట్రాంగ్ రూమ్ ప్రారంభించారు. ఎఫ్‌సీఎ చైర్మన్ శాంతిలాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లతో పటు ప్రముఖులు పాల్గొన్నారు

త్వరలో భారతీయ భాషల్లో వైద్య విద్య

- ప్రధాని మోడీ



పాట్నా : త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. అలాగే, దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ని ప్రధాని కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. కాగా, ఈ సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నీతీష్‌కుమార్ ప్రధాని పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. అయితే నితీష్‌ను మోడీ నిలువరించారు. కాగా, మోడీ పాదాలకు నీతీశ్ నమస్కరించేందుకు ప్రయత్నించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి కావడం గమనార్హం. జూన్‌లో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రధానిని కలిసిన సందర్భంలోనూ, అంతకుముందు లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ నవాదాలో నిర్వహించిన ఓ సభలో ప్రధాని పాదాలను తాకడానికి నితీష్ ప్రయత్నించారు.

అపెక్ సమావేశాలకు హాజరుకానున్న జిన్‌పింగ్

- జపాన్ ప్రధానితో భేటీ!

బీజింగ్ : ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (అపెక్) వేదిక ఆర్థిక నేతల సమావేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పాల్గొననున్నారు. ఇందు కోసం బుధవారం పెరూ రాజధాని లిమాకు ఆయన బయలుదేరి వెళ్ళారు. అపెక్ సమావేశం తర్వాత ఆయన బ్రెజిల్ పర్యటనకు వెళ్తారు. .అపెక్ సమావేశం సందర్భంగా జిన్‌పింగ్, జపాన్ ప్రధాని ఇషిబా ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా లిమాకు ఉత్తరంగా చాన్‌కేలో చైనా నిధులతో నిర్మించిన ఓడరేవును కూడా జిన్‌పింగ్ ప్రారంభించనున్నారు. ఈ ఓడరేవు చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఇతర దక్షిణ అమెరికా దేశాలకు కూడా సేవలందించనుంది. ఆసియా-పసిఫిక్ సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ఉధృతంగా చేపట్టాల్సిన సంస్కరణలు, ఇతర చర్యలపై జిన్‌పింగ్ కీలకోపన్యాసం చేయనున్నారు.

నేడు శ్రీలంక ఎన్నికలు

కొలంబో : శ్రీలంక పార్లమెంటు ఎన్నికలు గురువారం జరగనున్నాయి. 2022 ఆర్థిక సంక్షోభం తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ ఎన్నికలు స్వేచ్ఛగా, సాఫీగా సాగేలా చూడడం కోసం దాదాపు 90వేల మంది భద్రతా సిబ్బందిని రంగంలోకి దించారు. మొత్తం 13,314 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మొత్తం 1,71,40,354 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

విద్యార్థి ఆవిష్కరణ, పరిశ్రమ నైపుణ్యాల కలయికను నిర్వహించిన ఏఐ, ఎంఎల్ ఎక్స్‌పో

హైదరాబాద్: కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లోని ఏఐఎంఎల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో అపూర్వ విజయాన్ని సాధించింది, ఆవిష్కరణ మరియు సహకార స్ఫూర్తితో గుర్తించబడిన ఒక రోజు కోసం విద్యార్థులు, అధ్యాపకులు, ప్రముఖ పరిశ్రమ నిపుణులతో కూడిన శక్తివంతమైన సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తెలంగాణ ప్రభుత్వ ఐటీఈ&సి విభాగం, శ్రీకాంత్ సిన్హా మరియు గౌరవ అతిథిగా టిసిఎస్ హైదరాబాద్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ శ్రీ బాల ప్రసాద్ పెద్దిగారి పాల్గొన్నారు. వారితో పాటుగా, ఇతర ప్రముఖ ప్రొఫెషనల్స్ మరియు నిపుణుల హాజరు, విద్యార్థుల ప్రయత్నాలకు గణనీయమైన ప్రోత్సాహాన్ని మరియు గుర్తింపును అందించింది.

స్టార్టప్‌లకు సాధికారతకు ఫస్ట్ వింగ్స్ స్టార్ట్-అప్ లాంజ్‌ను ప్రారంభించిన ఐడిఎఫ్‌సి


హైదరాబాద్: ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్, ఈ రోజు స్టార్టప్ లాంజ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది భారతదేశంలో వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రారంభ-దశ స్టార్టప్‌లకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన ప్రత్యేక ప్రాంగణం. బెంగుళూరులోని కోరమంగళలో ఉన్న ఈ వినూత్న ప్రాంగణం, తమ వ్యాపారాలను విస్తరింప చేయాలనుకునే వ్యవస్థాపకులకు అవసరమైన వనరులు, మార్గదర్శకత్వం, నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా భవేష్ జటానియా, హెడ్ స్టార్టప్ బ్యాంకింగ్ మాట్లాడుతూ "భారతదేశంలో ఒక బ్యాంకు ద్వారా ప్రారంభించబడిన మొట్టమొదటి, వినూత్న కార్యక్రమం, ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ స్టార్టప్ లాంజ్‌ని ప్రారంభించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ స్టార్టప్ లాంజ్ సమావేశ మరియు సహకార కేంద్రంగా పనిచేస్తుంది, వ్యవస్థాపకులకు ఆవిష్కరణలు మరియు అభివృద్ధి చెందడానికి అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు.

సోషల్ మీడియాలో

అసభ్యంగా పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముంది?

- పిల్ దాఖలు చేయడంపై హైకోర్టు అభ్యంతరం

అమరావతి : సోషల్ మీడియాలో అసభ్య, అనుచిత, అభ్యంతరకర పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేస్తే తప్పెలా అవుతుందని పిటిషనర్లను హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు జడ్జిలపైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని గుర్తు చేసింది. ఇలాంటి వాళ్లను అదుపులో పెట్టేందుకు పోలీసు లు కేసులు నమోదు చేస్తే తప్పులేదని వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యవహారాలపై ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేయడం సబుబుకాదని, పిటిషన్ వేసుకోవాలని పిటిషనర్‌కు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టిన వాళ్లపై పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్నారంటూ పోలా విజయ్ బాబు దాఖలు చేసిన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ వాదిస్తూ, సోషల్ మీడియాలో ఉత్సాహంగా పనిచేసే వాళ్లపై పోలీసులు తమ ఇష్టానుసారంగా కేసులు నమోదు చేయడం సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకమన్నారు. ఇప్పటికే బాధితులు పోలీసుల అక్రమ నిర్బంధాలపై హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలు చేశారన్నారు. వాదనల తర్వాత హైకోర్టు.. సోషల్ మీడియా ఉన్న ది ఇష్టమొచ్చినట్లుగా చేయడానికి కాదని, ఇష్టారీతిన పోస్టులు పెట్టేవారిని చట్టం ముందు నిలబెడితే తప్పులేదని వ్యాఖ్యానించింది. ఈ విషయంపై తాము తర్వాత తగిన ఉత్తర్వులను జారీ చేస్తామని ప్రకటించింది.



ఏపీలో కేటాయింపులు లేకుండానే ఖర్చులు

పదేండ్లలో రూ.3.56 లక్షల కోట్లు? తప్పు పట్టిన కాగ్



అమరావతి : కేటాయింపులు లేకుండానే చేసే ఖర్చులు పెరుగుతున్నాయని కాగ్ పేర్కొంది. ఫలితంగా వ్యయానికి తగిన నిధులు అందడం లేదని తెలిపింది. బుధవారం నాడు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. కొన్ని శాఖల్లో కేటాయింపులు లేకుండానే ఖర్చు చేస్తుండగా మరికొన్ని శాఖల్లో చేసిన కేటాయింపులు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఉందని తెలిపింది. 2014-15 నుంచి 2023-24 మధ్య పదేళ్ల కాలంలో మొత్తం 3,55,900 కోట్ల రూపాయలను కేటాయింపులు లేకుండా ఖర్చు చేసినట్లు తెలిపింది. ఈ అదనపు వ్యయం మొత్తం 20 ఖాతాల్లో చోటుచేసుకున్నట్లు తేల్చింది. పంచాయతీరాజ్, జ్యుడీషియల్, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, విద్యుత్ శాఖల్లో ఇలా కేటాయింపులు లేకుండా ఖర్చు చేసినట్లు పేర్కొంది.

2023-24లో...

2023-24లో 49.44 వేల కోట్ల రూపాయలు కొన్ని శాఖలకు కేటాయించగా, అందులో 37.81 వేల కోట్లు మాత్రమే ఖర్చు అయ్యాయి. 11.69 వేల కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలాయి, దీనిని ప్రభుత్వం ఆదా నిధులుగా చూపించినట్లు తెలిపింది. ఇలా ఆదాగాచూపిన మొత్తాన్ని ఇతర శాఖల్లో ఖర్చు చేసినట్లు పేర్కొంది.

31 రోజులు మాత్రమే నగదు నిల్వలు:

2023-24లో రాష్ట్రం కనీస నగదు నిల్వను కేవలం 31 రోజులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఉంచగలిగిందని కాగ్ తెలిపింది.

165 రోజులు వేస్ అండ్ మీన్స్ ద్వారా 54,858 కోట్లు తీసుకోగా, 144 రోజులు ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా 49,960 కోట్లు వినియోగించినట్లు పేర్కొంది. 26 రోజులు ప్రత్యేక డ్రాయింగ్ సౌకర్యం ద్వారా నగదు నిల్వను నిర్వహించారని తెలిపింది.

లక్ష కోట్లకుపైగా చేబదులుతోనే

వేస్ అండ్ మీన్స్, ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా ఏకంగా లక్ష కోట్ల రూపాయలకుపైగా నిధులను అప్పుగా సమీకరించుకోవాల్సి వచ్చిందని కాగ్ తెలిపింది. 165 రోజుల వేస్ అండ్ మీన్స్ ద్వారా 54,858 కోట్లు, ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా 49,960 కోట్లు వాడుకున్నట్లు కాగ్ తన నివేదికలో పేర్కొంది. అత్యధికంగా గత 2023 మే, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లగా, 2013 ఏప్రిల్, జూన్, ఆగస్టు, నవంబర్, ఈ ఏడాది జనవరి మాసాల్లో వేస్ అండ్ మీన్స్ సౌకర్యాన్ని అధికంగా వినియోగించుకున్నారు.

బీరుట్ సమీపంలో నివాస భవంతిపై దాడి

- 14 మంది మృతి
- ఇజ్రాయిల్ అర్మీ కేంద్ర కార్యాలయంపై
- గాజాకు అందని సాయం



బీరుట్/ గాజా : పాలస్తీనా శరణార్థులు తలదాచుకుంటున్న శిబిరాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 14 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఇజ్రాయిల్ దాడికి ప్రతిగా తాము ఇజ్రాయిలీ ఆర్మీ కేంద్ర కార్యాలయంపై ఆత్మాహుతి డ్రోన్లతో దాడి చేసినట్లు హిజ్బుల్లాలు ప్రకటించారు. గత ఐదు వారాలుగా ఉత్తర గాజా దిగ్బంధనం కొనసాగుతున్న నేపథ్యంలో నవంబరు నెల్లో ఇప్పటివరకు ఒకే ఒక్కసారి మానవతా సాయం అందించే బృందం పర్యటించిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. అది కూడా నిర్వాసితులు తల దాచుకున్న శరణార్థి శిబిరాలపై దాడులు జరిగిన వెంటనే ఆహార సరఫరాల పంపిణీ జరిగిందని, అవి ఏ మేరకు అందాయో కూడా చెప్పలేమని పేర్కొంది. గాజాలో పరిస్థితులు అత్యంత అధ్వానంగా మారాయని సహాయక బృందాలు పేర్కొంటున్నాయి. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌కు దక్షిణంగా దావెత్‌లో నివాస భవంతిపై బుధవారం తెల్లవారు జామున జరిగిన దాడిలో ఆరుగురు మరణించారు. మరో 15మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ తన లక్ష్యాలను నెరవేర్చుకుందని, ఇక గాజాలో దాడులను ఆపేందుకు సమయం ఆసన్నమైందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. నెల రోజుల గడువులోగా గాజాకు సాయం పెంపొందించకపోతే మిలటరీ సాయంలో కోత విధిస్తామని హెచ్చరించిన అమెరికా, ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగుతుందని తాజాగా ప్రకటించింది.

ఇజ్రాయిల్‌లోని గలీలీ ప్రాంతంపై హిజ్బుల్లా 20వరకు రాకెట్‌లను ప్రయోగించిందని ఆర్మీ ప్రకటించింది. వాటిలో చాలావరకు అడ్డుకున్నామని, మరికొన్ని నష్టాన్ని కలిగించాయని తెలిపింది. హిజ్బుల్లాపై ఎలాంటి కార్యాచరణ చేపట్టనందుకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఇజ్రాయిల్ రాజకీయ నేతలు లెబనాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లెబనాన్ గడ్డ పై నుండి హిజ్బుల్లా జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని మితవాద ఇజ్రాయిల్ బెయితెను పార్టీ అధ్యక్షుడు అవిగ్డార్ లిబర్‌మన్ డిమాండ్ చేశారు. లెబనాన్ ఆర్మీ చర్యలు తీసుకోని పక్షంలో ఆ దేశంలో మౌలిక వసతులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

50మంది ఎమ్మెల్యేలకు బేరం

- రూ.50 కోట్ల చొప్పున లాబీయింగ్ : బీజేపీపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపణలు
- కాంగ్రెస్ సర్కార్ కూల్చటానికి కమలం పార్టీ కుటీల యత్నాలు



మైసూరు: కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు 50 మంది ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు చొప్పున ఇవ్వజూపిందని ఆరోపించారు. అయితే, ఇందుకు ఏ కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా అంగీకరించలేదని, అందుకే ఇప్పుడు బీజేపీ తమపై తప్పుడు కేసులు పెట్టే పనిలో పడిందన్నారు.

"సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఎలాగైనా పడగొట్టాలని.. 50 మంది ఎమ్మెల్యేలకు రూ.50కోట్ల చొప్పున వారు (ఆఫర్) చేశారు. అంత డబ్బు వారికి ఎక్కడ నుంచి వచ్చింది? మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప, బసవరాజ్ బొమ్మై, విపక్ష నేత ఆర్ అశోకా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆ నగదును చెల్లిస్తున్నారా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

"పిలవని పెండ్లిండ్లకు..పోలీసులు రెడీ..!"

మైసూరు జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన సీఎం సిద్ధరామయ్య.. బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ పార్టీ నేతలంతా రూ.కోట్లు సంపాదించారని, ఆ నగదును ఎమ్మెల్యేలకు ఎరగా వేశారన్నారు. అయినప్పటికీ తమ ఎమ్మెల్యేలు ఎవరూ తలొగ్గకపోవడంతో ఎలాగైనా తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు.

రెండు దశల్లో మెట్రో రైల్ ప్రాజెక్టు


- ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ



అమరావతి : విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక (సిఎంపి) చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపామని, అనుమతి రాగానే ప్రాజెక్టుపై ముందుకు వెళ్తామని శాసనసభలో వెల్లడించారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, బిజెపి శాసనసభాపక్ష నేత పెనుమత్స విష్ణుకుమార్‌రాజు మెట్రో రైల్ ఎప్పటిలోగా పూర్తవుతుందని అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విశాఖలో రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. వందశాతం కేంద్ర ప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచినట్లు తెలిపారు. ప్రతిపాదనలకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రికి లేఖ ఇవ్వడంతోపాటు సిఎం చంద్రబాబు కూడా ప్రధానికి లేఖ రాశారని తెలిపారు. మొదటి దశలో 46.23 కిలోమీటర్లు, రెండో దశలో 30.67 కిలోమీటర్లు అమలు చేసేందుకు ఎపి మెట్రోరైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి ప్రతిపాదనలు ఇచ్చారన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య ప్రాతిపదికన ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మొత్తం 40 శాతం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను సమకూర్చేందుకు 76.9 కిలోమీటర్లతో రూ.14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డిపిఆర్ ఇచ్చారన్నారు.

2021 ఏప్రిల్‌లోనే డిపిఆర్ ఇచ్చినప్పటికీ వైసిపి ప్రభుత్వం 2023 డిసెంబరు 15 వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.4 కిలోమీటర్లు, రెండో కారిడార్‌లో గురుద్వార నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07 కిలోమీటర్లు, మూడో కారిడార్‌లో తాటిచెట్ల పాలెం నుంచి వాల్తేరు వరకు 6.75 కిలోమీటర్ల మేర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

మొత్తంగా 46.23 కిలోమీటర్ల మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్టు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు 30.67 కిలోమీటర్లు 12 స్టేషన్లతో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్ వస్తున్న అంశాన్ని తమ సహచర ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతువాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్‌ప్లాంట్ జంక్షన్‌ల వద్ద టూ లెవల్ మెట్రో, ఫ్లై ఓవర్‌లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.



ఎన్ని ఇబ్బందులున్నా ముందుకే

- నదుల అనుసంధానంపై సిఎం ఆదేశం

అమరావతి : ఆర్థిక సమస్యలు, సవాళ్ల వంటి ఎన్ని ఇబ్బందులున్నా నదుల అనుసంధానంపై ముందుకే వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఎకరాకూ నీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిఎం అన్నారు. ఈ సమావేశంలో గోదావరి-పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలు సిఎం ముందు అధికారులు ఉంచారు ప్రధాన ప్రతిపాదనల్లో గోదావరి నుండి పోలవరం నీటిని కృష్ణా నదికి తరలించి అక్కడ నుండి బల్లాపల్లి రిజర్వాయర్, తర్వాత బనకచర్లకు తీసుకెళ్లే విధానాలపై చర్చ జరిగింది. అదేవిధంగా, గోదావరి నుండి బల్లాపల్లి మీదుగా సోమశిలకు నీటిని తరలించే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చింది. పోలవరం నీటిని ఎక్కువ మొత్తంలో కృష్ణకు తరలించేందుకు కాలువ సామర్థ్యాన్ని పెంచడం లేదా సమాంతర కాలువ తవ్వకం వంటి అంశాలను కూడా చర్చించారు.

సిఎం ఏం అన్నారు?

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, నదుల అనుసంధానం ద్వారా వథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరానికి సరఫరా చేయవచ్చని, అందులో భాగంగా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధా నంతో వేల ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రాజె క్టులను ముందుకు తీసుకెళ్లడమే వ లక్ష్యమని పేర్కొన్నారు.

పోలవరం పునరావాసం కోసం 18,295 ఇళ్లు

పోలవరం ప్రాజెక్టు పునరావాసం, పనుల ప్రగతిని కూడా ఈ సమీక్షలో అధికారులతో సిఎం చర్చించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని అధికారులు వివరించారు. గత ప్రభుత్వంలో 2022 నుండి పునరావాస కాలనీల నిర్మాణాలు నిలిపివేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు పాత రేట్లతో పనులు చేయలేమని అంటున్నారని సిఎం దృష్టికి తీసుకువచ్చారు, పెండింగ్‌లోరూ.155 కోట్ల రూపాయల బిల్లులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో భూసేకరణ, పునరావాస కార్యక్రమాలను సమాంతరంగా నిర్వహించాలని అన్నారు.ఈ పనుల కోసం తక్షణం రూ.2600 కోట్ల అవసరం ఉందని అధికారులు తెలపగా, ఆదేశాలు ఇవ్వనున్నట్లు సిఎం చెప్పారు.

. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసిఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణం గురించి వర్క్‌షాప్లట వచ్చిన అభిప్రాయాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు.

అమరావతికి లోకాయుక్త, హెచ్‌ఆర్‌సి తరలింపు

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం



అమరావతి : కర్నూలులోని రాష్ట్ర లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సి) కార్యాలయాలను అమరావతికి తరలించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. త్వరలోనే ఉత్తర్వులు, ఆపై నోటిఫికేషన్ జారీ వెలువరిస్తామని వివరించింది. అయితే, ఆ వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రవి చీమలపాటితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. లోకాయుక్త, హెచ్‌ఆర్‌సిలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ మద్దిపాటి శైలజ 2021లో దాఖలు చేసిన పిల్‌పై తదుపరి విచారణను మూడు నెలలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో జస్టిస్ పేరిట అన్ని కోర్టులు, ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని, వీటి విషయంలో చెప్పడం లేదని పిటిషనర్ తరపున న్యాయవాది డిఎస్ఎన్‌వి ప్రసాద్ బాబు చెప్పారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సింగమనేని ప్రణతి వాదిస్తూ, రాజధానిలో ఏర్పాటు చేసే విషయాలపై కౌంటర్ వేస్తామని చెప్పారు.



రామ్‌గోపాల్ వర్మ ఇంటికి పోలీసులు

- విచారణకు హాజరు కావాలని నోటీసులు

హైదరాబాద్ : సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య ఆధ్వర్యంలోని పోలీసుల బృందం బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వర్మ ఇంటికి వెళ్లింది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌పై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని నోటీసులు అందజేశారు. ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులతోపాటు.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వర్మ ఎక్స్‌లో పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు స్టేషన్‌లో కేసు నమోదైంది. మద్దిపాడు మండల టిడిపి కార్యదర్శి ఎం రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు తుళ్లూరులోనూ రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదైంది.

చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ ఫొటోలను రామ్‌గోపాల్ వర్మ గతంలో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టారని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు తుళ్లూరు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.